http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 21 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5    వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## అలాంటి ట్రాప్‌లో పడొద్దు

- ఇరాన్‌లో జాబ్ ఆఫర్లపై కేంద్రం వార్నింగ్
- భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే.
- ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం
- పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి
- ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు.

## కాంగ్రెస్‌కు వరుస కష్టాలు



గులాబీ సమస్యలే శ్రీరామరక్ష

ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి

దీంతో ప్రైవేట్ డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ

హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల్లో ఉంది. ప్రజా సమస్యలను పరిష్కరిచడంలో అనేక సమస్యలు ఎదుర్కొంటోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్, గ్రూప్–1 రిక్రూట్‌మెంట్, యూరియా కొరత, బీసీ రిజర్వేషన్, పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల ఇష్యూ వంటి సమస్యలు ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయి. ఈ సమస్యలు విద్యార్థులు, ఉద్యోగార్థులు, రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అయితే వారి కోసం పోరాడి వారి మద్దతు పొందాల్సిన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రం సైలెంట్‌గా ఉంటోంది. రాజకీయ అంశాలపై మాత్రమే ప్రకటనలు చేస్తోంది. ప్రజా సమస్యలపై స్పందించడం మానేసింది. తెలంగాణలో ూఅ, ూు, ఃఅ, ఇఃఅ, మైనారిటీ విద్యార్థులకు అందించే రీయింబర్స్‌మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీ పథకానికి సుమారు రూ.8,000 నుండి 10,000 కోట్ల డ్యూస్ చెల్లించలేదు. దీంతో ప్రైవేట్ డిగ్రీ, ఖఉ, ఇంజనీరింగ్ కాలేజీల అసోసియేషన్లు కాలేజీలు మూసివేస్తామని హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. మరో వైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్–1 పరీక్షల్లో ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీలు , వాల్యుయేషన్ ఎర్రర్స్ కారణంగా తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 9, 2025న మెయిన్స్ రిజల్ట్స్ , జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను క్యాన్సిల్ చేసింది. 2024 ఫిబ్రవరి నోటిఫికేషన్‌లో 563 పోస్టులకు ప్రిలిమ్స్ పూర్తి చేసిన అభ్యర్థుల మెయిన్స్ ఆన్సర్ షీట్లను మాన్యువల్‌గా రీ–ఎవాల్యుయేట్ చేయాలని ఆదేశించింది. దీనిపై నిరుద్యోగుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. 2025 ఖరీఫ్ సీజన్‌లో - మిగతా3లో

## ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ

- దేశంలోనే తొలిసారిగా అత్యాధునిక టెక్నాలజీ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం .....
- ఫ్యాక్టరీలో ట్రయల్ రన్ విజయవంతం .....
  సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్‌తో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ.....
- ఆయిల్ ఫామ్ సాగులో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుంది.........
- త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం..
- మంత్రి తుమ్మల .....



హైదరాబాద్

నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ తో ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ పట్టనుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు.శనివారం నాడు అధికారులతో కలసి సిద్దిపేట జిల్లా నర్మేట్ట లో ఆయిల్ ఫెడ్ 300 కోట్లతో నిర్మాణం చేసిన పామాయిల్ ఫ్యాక్టరీ పరిశీలించారు.ట్రయల్ రన్ విజయవంతం కావడంతో అధికారులను సిబ్బందిని అభినందించారు.ఈ సందర్భంగా - మిగతా3లో



## ఉగ్రవాద కుట్ర భగ్నం

- జమ్ముకశ్మీర్‌లో చైనా గ్రెనేడ్లు స్వాధీనం..
- పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం
- 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం
- సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం

## విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు


- హెచ్1బీ వీసా ఫీజు పెంపు వేళ మోదీ కీలక వ్యాఖ్యలు
- 'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది
- ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు
- మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి
- విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది
- కాంగ్రెస్ విధానాలతో యువతకు హాని
- కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని విస్మరించింది.



## మహిళలకు వడ్డీ లేని రుణాలు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ప్రణాళికతో ముందుకెళు_న్నాం
- సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామంటే అందరూ నవ్వారు
- మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం.
- హైదరాబాద్ లో 50,764





## మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

- ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా
- విజయ్ సంచలన వ్యాఖ్యలు
- ఎల్‌టీటీఐ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు
- "ఈళం తమిళులు మన సంతతి వాళ్లు
- వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే..
- తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు.
- "మేం డీఎంకేలా ప్రభుత్వంలా సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం

## ఆరోగ్య శ్రీ సేవలపై డోలాయామానం

అందరికీ వైద్యం

హెల్త్ కేర్ ట్రస్ట్

రాజీవ్ ఆరోగ్యశ్రీ

- ఆస్పత్రుల మాటొకటి... సర్కారీ మరొకటి
- ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.
- విభిన్న ప్రకటనల ద్వారా ఆరోగ్యశ్రీ సేవల విషయంలో సందిగ్ధం

హైదరాబాద్

తెలంగాణలో 1400 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించడంతోపాటు ఆసుపత్రిలో సేవల ధరలు 20శాతం పెంచాలని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులు సేవలు నిలివేస్తున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలు రోగులను అయోమయంలో పడేస్తున్నాయి. ప్రవేటు ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడంపై రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రులలో సేవలు కొనసాగిస్తూ, వేరేవాటిలో మాత్రం సేవలు నిలివేవడం - మిగతా3లో



## రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా

- "విద్యా వ్యవస్థ పూర్తిగా దుర్భర పరిస్థితుల్లోకి వెళ్లింది
- రేవంత్ రెడ్డికి ఢిల్లీకి వెళ్లడమే సరిపోతోంది
- శ్యామ్ పిట్రోడా ట్రైనింగ్ ఇవ్వడం వల్లే రాహుల్ గాంధీ అలా తయారయ్యారు

## అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్

- వీసా ఫీజుపై అమితాబ్ కాంత్
- "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్–1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది.
- భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది
- అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది"



## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

- సిరియా వలసదారులకు అమెరికా ఆదేశం
- సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు
- 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా.
- లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరిక



# విదేశాలపై ఆధారపడటమే ప్రధాన శత్రువు

గాంధీనగర్: ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

'నేడు భారత్ "విశ్వబంధు" స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు.

ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశంలో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నామన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు



చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

కాంగ్రెస్ విధానాలతో యువతకు హాని

'భారతదేశంలో సామర్థ్యానికి ఎప్పుడూ కొరత లేదు. అయితే కాంగ్రెస్ దేశ సామర్థ్యాన్ని విస్మరించింది. అందుకే స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నుండి ఏడు దశాబ్దాల తర్వాత కూడా భారతదేశం నిజంగా దక్కించుకోవలసినది సాధించలేకపోయింది. దీనికి రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి.. చాలా కాలం పాటు కాంగ్రెస్ దేశాన్ని లైసెన్స్ రాజ్‌లో బంధించి, ప్రపంచ మార్కెట్ల నుండి ఒంటరిగా ఉంచింది. తరువాత.. ప్రపంచీకరణ యుగం ప్రారంభమైనప్పుడు కాంగ్రెస్ కేవలం దిగుమతుల మార్గాన్ని అనుసరించింది. అప్పుడు కూడా వేల కోట్ల విలువైన కుంభకోణాలకు పాల్పడింది. ఇటువంటి విధానాలతో కాంగ్రెస్ మన దేశ యువతకు తీవ్ర హాని కలిగించింది' అని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తన సొంత రాష్ట్రం గుజరాత్‌లో 'సముద్ర సే సమృద్ధి' కార్యక్రమంలో పాల్గొన్నారు. గుజరాత్‌లో మౌలిక సదుపాయాలు, సముద్ర రంగాన్ని మెరుగుపరచడంపై దృష్టి పెట్టి రూ.34,200 కోట్లకు పైగా వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించారు. ప్రధానమంత్రి భావ్‌నగర్‌లో జరిగిన సభలో ప్రసంగించారు. 'నా పుట్టినరోజున శుభాకాంక్షలు పంపిన దేశవిదేశీయులందరికీ కృతజ్ఞతలు. విశ్వకర్మ జయంతి నుండి గాంధీ జయంతి వరకు, దేశవ్యాప్తంగా సేవా పఖ్వాడాను జరుపుకుంటున్నారు. గత మూడు రోజుల్లో సేవా పఖ్వాడా కింద పలు కార్యక్రమాలు జరిగాయి. గుజరాత్‌లో ఇప్పటివరకు రక్తదాన శిబిరాల్లో లక్ష మంది రక్తదానం చేశారు. అనేక నగరాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలో 30 వేలకు మించిన ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. నవరాత్రి పండుగ ప్రారంభం కానున్న సమయంలో నేను భావ్‌నగర్‌కు వచ్చాను. ఈసారి జీఎస్టీ తగ్గింపు కారణంగా మార్కెట్లు మరింత ఉత్సాహంగా ఉంటాయని భావిస్తున్నాను. ఈ పండుగ వాతావరణంలోమనం 'సముద్ర సే సమృద్ధి' పండుగను జరుపుకుంటున్నాం. నేడు భారతదేశం 'విశ్వబంధు' స్ఫూర్తితో ముందుకు సాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతర దేశాలపై ఆధారపడాల్సి రావడం. ఇదే మన అతిపెద్ద శత్రువు, ఈ శత్రువును మనం ఓడించాలి. విదేశాలపై ఆధారపడటం ఎంత ఎక్కువగా ఉంటే, దేశం అంతగా వైఫల్యం చెందుతుంది. . ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన మన దేశం ఆత్మనిర్భర్ భారత్‌గా మారాలి' అని ప్రధాని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం

కోలీవుడ్ అగ్ర నటుడు, తమిళగ వెట్రి కగళం అధినేత విజయ్ చేసిన వ్యాఖ్యలు తమిళనాట రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఎల్‌టీటీఐ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌పై తీవ్రస్థాయిలో ప్రశంసలు గుప్పించారాయన. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యలో ప్రభాకరన్ మాస్టర్ మైండ్ అన్న విషయం తెలిసిందే.

వచ్చే ఏడాది జరగబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా విజయ్ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రచార యాత్రలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో శనివారం నాగపట్టణంలో జరిగిన టీవీకే ప్రచార సభలో విజయ్ భావోద్వేగంగా ప్రసంగించారు. "ఈళం తమిళులు మన సంతతి వాళ్లు. వాళ్లు శ్రీలంకలో ఉన్నా.. ప్రపంచంలో ఏమూల ఉన్నా సరే.. తమ నాయకుడ్ని కోల్పోయిన బాధలో ఉండి ఉంటారు. ఆయన(ప్రభాకరన్‌ను ఉద్దేశించి..) వాళ్లకు తల్లి లాంటి ప్రేమను పంచారు. శ్రీలంక తమిళుల కోసం మనం గొంతెత్తడం మన బాధ్యత" అని ప్రసంగించారు.

నాగపట్టణం శ్రీలంక సమీపంలో ఉండడం.. ఈళం తమిళుల సమస్య కారణంగా మత్స్యకారుల జీవనోపాధి తీవ్రంగా ప్రభావితం కావడం వల్ల విజయ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోంది. అదే సమయంలో మత్స్యకారుల సమస్యలపైనా ఆయన మాట్లాడారు. "మేం డీఎంకేలా ప్రభుత్వంలా సుదీర్ఘమైన లేఖలు రాసి.. ఆపై మౌనంగా ఉండిపోం. మత్స్యకారుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం. ఇది టీవీకే ప్రధాన అజెండా కూడా అని అన్నారు. మత్స్యకారుల జీవితాలు ఎంత ముఖ్యమో.. ఈలమ్ తమిళుల జీవితాలు కూడా మాకు అంతే ముఖ్యం అని అన్నారాయన.

అయితే శ్రీలంక తమిళులకు విజయ్ మద్దతు ప్రకటించడం ఇదేం తొలిసారి కాదు. శ్రీలంక అంతర్యుద్ధ (2008 చివరి నుంచి 2009 మే వరకు) సమయంలో ఉత్తర శ్రీలంకలోని ముల్లివాయ్కాల్ ప్రాంతంలో సైన్యం చేతిలో తమిళులు ఊచకోతకు గురికావడం తీవ్ర దుమారం రేపింది. దీనికి



నిరసగా చెన్నైలో జరిగిన నిరాహార దీక్ష కార్యక్రమంలో విజయ్ పాల్గొని శ్రీలంక తమిళులకు సంఘీభావం ప్రకటించారు. అయితే ఆ సమయంలో శ్రీలంక తమిళులకు మద్దతు ఇవ్వడం అంటే ఎల్‌టీటీఈకి మద్దతు ఇచ్చినట్లు కాదని ఆయన స్పష్టం చేశారు. కానీ.. గతంలో కరుణానిధి సహా తమిళనాడుకు చెందిన ఏ రాజకీయ నేత కూడా నేరుగా ప్రభాకరన్‌పై ఈ స్థాయిలో ప్రశంసలు గుప్పించిన దాఖలాలు లేవు. ప్రభాకరన్‌ను తాను ఉగ్రవాదిగా చూడదని.. అయితే ఈళం తమిళుల కోసం ఎల్‌టీటీఈ లక్ష్యాలు గొప్పవే అయినా.. ఆచరించే పద్దతులు సరికావంటూ కరుణానిధి బహిరంగంగానే చెబుతుండేవారు. అలాంటి విజయ్ ఇప్పుడు బహిరంగంగా ప్రభాకరన్‌పై చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్‌గా మారాయి.

**విజయ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రియాక్షన్**

విజయ్ వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ స్పందిస్తూ.. ప్రభాకరన్ %ూఱుజు% అధినేతగా, భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు కుట్ర పన్నిన వ్యక్తి అనే విషయం గుర్తుంచుకోవాలి. అలాంటి వ్యక్తిని పొగడటం భారత ప్రజల భావోద్వేగాలను దెబ్బతీయడమే. పైగా ఎల్టీటీఈపై భారత ప్రభుత్వ నిషేధం ఉంది. అలాంటప్పుడు ఆ గ్రూప్ అధినేతను పొగడడం చట్టపరంగా, నైతికంగా అనుచితం అని మాణికం ఠాగూర్ అన్నారు.

**ఎల్‌టీటీఈ ప్రస్థానం**

(లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ ఈళం) అనేది 1976లో స్థాపితమైన ఒక సాయుధ సంస్థ. శ్రీలంకలో స్వతంత్ర తమిళ ఈళం ప్రాంతం కోసం దశాబ్దాల పాటు పోరాటం చేసింది. ఫలితంగా ఆ సంస్థకు, సైన్యానికి మధ్య జరిగిన అంతర్యుద్ధంలో వేలాది శరణార్థులుగా భారత్‌కు వచ్చారు. అయితే.. ఆ సమయంలో భారత ప్రధానిగా ఉన్న రాజీవ్ గాంధీ ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్ (%ఝూఖఖీ%) పేరిట సైన్యాన్ని శ్రీలంకకు పంపించారు. మూడేళ్లపాటు అది ఆ సాయుధ సంస్థతో యుద్ధం చేసి 1990లో భారత్‌కు తిరిగి వచ్చేసింది. అయితే.. ఈ చర్యను ద్రోహంగా భావించిన ఎల్‌టీటీఐ ప్రతీకారం కోసం ఎదురు చూసింది.

1991లో శ్రీపెరంబుదూర్‌లో ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన రాజీవ్ గాంధీ.. మానవ బాంబు జరిపిన ఆత్మాహుతి దాడిలో మరణించారు. ఈ ఘటన తర్వాత అప్పటి భారత ప్రభుత్వం ఎల్‌టీటీఈని నిషేధించింది. భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకు %ూఱుజు% అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ మరియు ఆయన ఇంటెలిజెన్స్ చీఫ్ పొట్టు అమ్మన్ కలిసి కుట్ర పన్నినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అయితే.. రాజీవ్ గాంధీని తామే హతమార్చినట్లు ఎల్‌టీటీఈ ఏనాడూ అధికారికంగా ఒప్పుకోలేదు. అలాగని ఖండించనూ లేదు. చివరకు 2009లో శ్రీలంక సైన్యం చేతిలో ఎల్‌టీటీఈ ఓడిపోవడమే కాకుండా.. ఆ గ్రూప్ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ హతమయ్యారు. అప్పటితో %ూఱుజు% అంతరించిపోయింది.

# అమెరికాకే ఊపిరాడదు.. భారత్‌కు టర్బోఛార్జ్

ఇంటర్నెట్‌డెస్క్: హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై నీతి ఆయోగ్ మాజీ సీఈఓ అమితాబ్ కాంత్ స్పందించారు. ఆ చర్య అమెరికానే ఉక్కిరిబిక్కిరి చేస్తుందని వ్యాఖ్యానించారు. "ట్రంప్ విధించిన లక్ష డాలర్ల హెచ్-1బీ వీసా ఫీజు యూఎస్ ఆవిష్కరణలకు ఊపిరాడకుండా చేస్తుంది. భారతదేశాన్ని టర్బోఛార్జ్ చేస్తుంది. ప్రపంచస్థాయి ప్రతిభకు తలుపులు మూసేయడం వల్ల అమెరికాలో ఏర్పడాల్సిన ల్యాబ్స్, పేటెంట్లు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లు బెంగళూరు, హైదరాబాద్, పుణె, గురుగ్రామ్‌కు వచ్చేస్తాయి. దాంతో భారతదేశంలో అత్యుత్తమ వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు వికసిత్ భారత్ దిశగా దేశ పురోగతికి దోహదం చేసే అవకాశం ఉంది. అమెరికాకు నష్టం కలిగించే ఈ నిర్ణయం భారత్‌కు లాభం చేకూర్చనుంది" అని అమితాబ్‌కాంత్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మన దేశానికి మేలు చేకూర్చుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**ట్రంప్ చర్యను ఖండిస్తోన్న యూఎస్ ప్రముఖులు..**

ఇదొక నిర్లక్ష్యపూరిత ప్రయత్నం. మన శ్రామికశక్తిని ఎంతోకాలంగా బలోపేతం చేసిన, ఆవిష్కరణలకు దోహదం చేసిన, లక్షలాది మంది అమెరికన్లకు ఉపాధి కల్పించే పరిశ్రమలను ఏర్పాటుచేయడంలో సహాయపడిన అధిక



నైపుణ్యం కలిగిన కార్మికులను అమెరికా నుంచి దూరం చేయడమే అవుతోంది.. యూఎస్ కాంగ్రెస్ సభ్యుడు రాజా కృష్ణమూర్తి

హెచ్-1బీ ప్రోగ్రామ్ అనేది ఆవిష్కరణలకు ప్రాణాధారం. దానిద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాలెంట్‌ను అమెరికా ఆకర్షిస్తోంది. ఈ ఫీజు వల్ల ఇకపై అడ్డంకులు ఎదురుకానున్నాయి. భిన్నమైన టాలెంట్ ఆధారంగా నడిచే చిన్న వ్యాపారాలు, స్టార్టప్‌లను అణచివేస్తుంది. ఆర్థికవ్యవస్థ దూసుకెళ్లేందుకు ఉపకరించే నిపుణులను దూరం చేస్తుంది..అజయ్ భుటోరియా, జోబైడెన్ మాజీ సలహాదారు

ఈ నిర్ణయం దురదృష్టకరమని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్, టెక్ పరిశ్రమకు నష్టం చేకూర్చనుందని అంచనా వేస్తున్నారు. స్టెమ్ కోర్సు ద్వారా యూఎస్ (%ఖూూ%) విద్యాభ్యాసం చేసినవారిపై ఇప్పటికే ఏఐ, టారిఫ్‌లు ప్రభావం చూపుతుండగా, ఈ ఫీజు పెనుభారం కానుందని చెప్తున్నారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దాంతో ఆ సంస్థలు వారిని నియమించుకునేందుకు మొగ్గు చూపకపోవచ్చని తెలుస్తోంది

## మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో దారుణం

**ఇంపాల్ :** మణిపూర్ రాజధాని ఇంపాల్‌లో దారుణం ఘటన వెలుగు చూసింది. అస్సాం రైఫిల్స్‌కు చెందిన వాహనంపై కొందరు గుర్తుతెలియన వ్యక్తులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు జవాన్లు మరణించగా, మరో ఐదుగురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. ఇంఫాల్ నుంచి బిష్ణుపూర్‌కు శుక్రవారం సాయంత్రం పారామిలిటరీ దళాల 407 టాటా వాహనం బయల్దేరాయి. వారు ప్రయాణిస్తున్న వాహనం నంబోల్ సబెల్ లీకాయ్ ప్రాంతంలోకి రాగానే కొందరు గుర్తు తెలియని ముష్కరులు సైనికుల వాహనంపై కాల్పులు జరపడం స్టార్ట్ చేశారు. తమ దగ్గర ఉన్న తుపాకులతో కాల్పులకు తెగబడ్డారు. ఈ ముష్కరుల దాడిలో సుమారు అస్సాం రైఫిల్స్‌కు చెందిన ఇద్దరు సిబ్బంది అమరులయ్యారు. మరో ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ఇంఫాల్‌లోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఖీఎఓూ)కి తరలించారు. ప్రస్తుతం వారకి అక్కడ చికిత్స అందిస్తున్నారు. ఈ విషయాన్ని భారత సైన్యం ఒక అధికారిక ప్రకటన ద్వారా వెల్లడించింది.అయితే ప్రస్తుతానికి, ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటించలేదు. సైనికులపై ఈ దాడికి పాల్పడిన సాయుధ వ్యక్తులను పట్టుకోవడానికి ఆర్మీ అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు ఈ ఘటనపై మణిపూర్ గవర్నర్ అజయ్ కుమార్ భల్లా స్పందించారు. ఆయన ఈ దాడిని ఖండిస్తూ, విధి నిర్వహణలో మరణించిన సైనికుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సంఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## అలాంటి ట్రాప్‌లో పడొద్దు



**ఇంటర్నెట్‌డెస్క్:** ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి.. భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా వీటిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అలాంటి ట్రాప్‌లలో పడొద్దని హెచ్చరికలు జారీ చేసింది. 'భారతీయ పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం' అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ హెచ్చరించారు.

**ఐరాసలో పాక్ సింధు జలాల ప్రస్తావన.. గట్టిగా బుద్ధి చెప్పిన భారత్**

అస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. హరియాణాలో ఇమిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు అమన్ అనే వ్యక్తి కేరళకు చెందిన హిమాన్షు మాథుర్‌కు పరిచయమయ్యాడు. అస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. కొంత డబ్బు తీసుకొని ఇరాన్ తీసుకెళ్లాడు. అక్కడ ఓ గ్యాంగ్ వీరిని కిడ్నాప్ చేసింది. అమన్ కూడా ఆ గ్యాంగ్‌లో భాగమేనని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మాథుర్ కుటుంబానికి కిడ్నాపర్‌లు ఫోన్ చేసి రూ.కోటి డిమాండ్ చేయగా.. చివరకు రూ.20 లక్షలు తీసుకొని విడుదల చేశారు. అంతకుముందు కూడా ముగ్గురు భారతీయ యువకులు టెహ్రాన్‌లో ఇలానే కిడ్నాప్‌కు గురయ్యారు. ఉద్యోగం కోసం ఏజెంట్ల సాయంతో దిల్లీ మీదుగా అస్ట్రేలియాకు బయలుదేరిన యువకులను ఇరాన్‌లో ఓ ముఠా వారిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి పోలీసుల సాయంతో బందీలుగా ఉన్న యువకులను విడిపించారు.

## ఉగ్రవాద కుట్ర భగ్నం



**శ్రీనగర్:** జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. చైనా గ్రెనేడ్లతోపాటు పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. పూంచ్ సెక్టార్‌లోని ఒక చోట ఆయుధాలున్నట్లు నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. 20 చైనా హ్యాండ్ గ్రెనేడ్‌లతో సహా పలు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఉగ్రవాద కార్యకలాపాల కోసం తరలించేందుకు వాటిని అక్కడ దాచినట్లు భద్రతా సిబ్బంది అనుమానం వ్యక్తం చేశారు. సకాలంలో వీటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడంతో ఉగ్రవాద కుట్రను భగ్నం చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా, కశ్మీర్‌లోని ఏడు జిల్లాలైన శ్రీనగర్, బారాముల్లా, అనంత్‌నాగ్, కుప్వారా, హంద్వారా, పుల్వామా, షోపియన్‌లో జమ్ముకశ్మీర్ పోలీసులు, కౌంటర్ ఇంటెలిజెన్స్ సిబ్బంది కలిసి సోదాలు నిర్వహించారు. ఉగ్రవాద నేరాలకు సంబంధించిన డిజిటల్ పరికరాలతోపాటు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

ఇప్పటికే అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా సిరియన్ వలసదారులకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. కాగా వేల మంది సిరియన్ పౌరులు తాత్కాలిక రక్షణ హోదా కింద అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ వ్యాఖ్యానించారు. సుమారు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు.

# ఆరోగ్య శ్రీ సేవలపై డోలాయామానం

-మొదటిపేజీ తరువాయి

ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆరోగ్యశ్రీ సేవలపై ప్రభుత్వం స్పందిస్తూ కేవలం 13శాతం ఆసుపత్రులలో మాత్రమే ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోయాయని, మిగతా ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్యం అందుతోందని అంటోంది. ఇలా విభిన్న ప్రకటనల ద్వారా ఆరోగ్యశ్రీ సేవల విషయంలో సందిగ్ధం నెలకొంది.వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు 2008లో ఆరోగ్యశ్రీ పథకం అమల్లోకి వచ్చింది. పేదలకు మెరుగైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందిచాలనే లక్ష్యంతో మొదలైన ఈ పథకం తరువాతి కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంది, నేటికీ ఎదుర్కొంటూనే ఉంది. వైఎస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరోగ్యశ్రీ పథకం ఆయన మరణం తరువాత రోశయ్య హాయంలో కొంతకాలం ఆటంకాలు లేకుండా కొనసాగింది. ప్రవేటు ఆసుపత్రులకు బిల్లులు చెల్లించడం కోసం అప్పట్లో ఈ పథకం కొ?సం ప్రత్యేకంగా గ్రీన్ చానెల్ ఏర్పాటు చేసి మరీ 45 రోజుల్లోపే ప్రవేటు ఆసుపత్రులకు బకాయిలు విడుదల చేసేవారు. అప్పట్లో ఐఎఎస్ అధికారి బాబు ప్రత్యేక చొరవతో ఆసుపత్రులకు ఎటువంటి ఇబ్బందులు రాలేదు. 2014 తరువాత పరిస్దితులు పూర్తిగా మారిపోయాయి. పెరుగుతున్న వేతనాలు, ఆసుపత్రి నిర్వహణ వ్యయం దృష్టిలో పెట్టుకుని ప్రతీ రెండేళ్లకోసారి రివ్యూచేసి , 20శాతం వైద్య సేవల ఖర్చు పెంచాలని ప్రవేటు ఆసుపత్రులు చేసిన వినతిని పరిగణలోకి తీసుకున్న అప్పటి ప్రభుత్వం , ఖచ్చితంగా పెంచుతామని హామీ ఇచ్చింది. అది మొదలు నేటి వరకూ ఒక్కసారి కూడా వైద్యసేవల ఖర్చు పెంపుపై కనీసం రివ్వూ చేసిన దాఖలాలు లేవు. 20శాతం కాదుకదా, పైసా కూడా పెంచిన పరిస్దితి లేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఆరోగ్యశ్రీపై కనీసం ఒక్కటంటే ఒక్క సమీక్ష నిర్వహించలేదని నెట్ వర్క్ ఆసుపత్రులు ఆరోపిస్తున్నాయి. ఏళ్లతరబడి పేరుకుపోయిన నెట్ వర్క్ ఆసుపత్రుల సమస్యలు కనీసం పరిష్కారం దిశగా ఒక్క అడుగు పడలేదంటున్నారు. హరీష్ రావు మంత్రిగా ఉన్న సమయంలో కొంత వరకూ నిధులు విడుదల చేశారు. గత రెండేళ్లుగా పాత బకాయిలు పూర్తిగా చెల్లించడం మానేశారు. ఇలా కర్ణుడి చావుకి వంద కారణాలు అన్నట్లుగా వైఎస్ హాయం తరువాత నెమ్మదిగా ఆరోగ్యశ్రీ తీవ్ర నిర్లక్ష్యానికి గురైయ్యిందనేది వాస్తవం.ఒకప్పుడు 20శాతం ఉచితంతో మొదలైన ఆరోగ్యశ్రీ తరువాత కాలంలో బిపిఎల్ లబ్దిదారులకు 80శాతం ఉచితం వైద్యం అందిస్తున్నాం. ఇలా దాదాపు పూర్తి స్దాయిలో క్రెడిట్ పై వైద్యసేవలు అందించడం, 1400 కో?ట్ల రూపాయలు పెండింగ్ బకాయిలు పేరుకుపోవడంతో దిక్కుతోచని స్దితిలో ఆరోగ్యశ్రీ సేవలు నిలివేస్తున్నామని చెబుతున్నాయి నెట్ వర్క్ ఆసుపత్రులు. రెండు రోజులుగా తెలంగాణలో ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతపై నెట్ వర్క్ ఆసుపత్రులకు తెలంగాణ ప్రభుత్వం స్వీట్ వార్నింగ్ ఇచ్చింది. వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా స్పందిస్తూ, గత ప్రభుత్వం నెలకు 50 కోట్ల రూపాయాలు మాత్రమే నిధులు విడుదల చేసింది, మేము 100 కోట్లు ఇస్తున్నాం. దయచేసి అర్ధం చేసుకోండి. మీకు ఇచ్చిన అవకాశం మిస్ యూజ్ చేసుకోవద్దంటూ చెప్పారు.

# ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో నుంచి ఎందుకు వెళ్లిపోతోంది?



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో దీర్ఘకాలంగా మెట్రో రైల్ ను ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహిస్తోంది.. సేవల విషయం లోనూ సమర్థవంతంగా వ్యవహరిస్తోంది. అయితే అటువంటి సంస్థ మెట్రో రైలు ప్రాజెక్టు నుంచి తప్పుకుంటామని వ్యాఖ్యానించడం సంచలనం కలిగిస్తోంది. దీనికి తోడు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి కీలక నాయకుడు కేటీఆర్ ముడుపుల వల్లే ఎల్ అండ్ టీ మెట్రో నుంచి వెళ్ళిపోతోందని ఆరోపించారు. దీంతో ఎల్ అండ్ టీ వ్యవహారం రాజకీయంగా సంచలనంగా మారింది..మెట్రో ప్రాజెక్ట్ నుంచి పదేపదే వెళ్ళిపోతామని ఎల్ అండ్ టీ చెబుతుండడం పట్ల రేవంత్ ప్రభుత్వం కూడా సీరియస్ గానే దృష్టి సారించినట్టు తెలుస్తోంది.. పదేపదే వెళ్ళిపోతామని చెబితే.. దానికి తాము సరే అంటామని ప్రభుత్వం చెప్పినట్టు తెలుస్తోంది. మెట్రో రెండో దశ ప్రాజెక్టు ను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించి.. నిర్వహించాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఈ పరిణామాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి దశ కూడా తామే నిర్వహిస్తామని ప్రభుత్వం ముందుకు వచ్చినట్టు తెలుస్తోంది.. అప్పులు, వడ్డీలు అధికంగా ఉన్నాయని ఎల్ అండ్ టీ చెబుతుండగా.. ఇచ్చిన ఆస్తులు నిర్వహణ సరిగా లేదని ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. అంతర్గతంగాను మెట్రో రైలు నిర్వహణ తనకు ఏమాత్రం ఉపయుక్తంగా లేదని ఎల్ అండ్ టీ అంతర్గతంగా వ్యాఖ్యానించింది. లేఖలు కూడా రాసింది.. మరోవైపు రెండోదశ నిర్మాణానికి సంబంధించి మొదటి విడతలో 24,259 కోట్లు, రెండవ విడుదల 19,450 కోట్లతో ప్రభుత్వమే విస్తరణ చేపడుతుందని ఇటీవల ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.హైదరాబాదులో మెట్రో డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను మెట్రో రైలు తో అనుసంధానించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం భావించింది. ఇంతటి భారీ విస్తరణకు ప్రణాళికలు చేపట్టిన ప్రభుత్వం.. మొదటి విడత నిర్వహణను చేతుల్లోకి తీసుకోవడానికి ఇబ్బంది ఉండదని భావిస్తోంది. అయితే ప్రభుత్వం తానంతట తానుగా ఆ ప్రతిపాదన పెట్టదని.. ఒకవేళ ఎల్ అండ్ టీ ఓకే అంటే మాత్రం వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలని సర్కార్ ఉన్నట్టు తెలుస్తోంది. మనదేశంలో చాలా రాష్ట్రాలలో ప్రభుత్వాలే మెట్రో రైలు వ్యవస్థను నిర్వహిస్తున్నాయి. తెలంగాణలో కూడా అదే విధంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అవసరమైతే దీనికోసం ఒక ప్రత్యేకమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వ మదిలో ఉంది. నిధుల సమీకరణ కూడా దీనికోసం పనికి వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే ఎల్ అండ్ టీ కి కేటాయించిన ఆస్తుల విషయంలో నిర్వహణ సరిగా లేకపోవడంతో ప్రభుత్వం అసంతృప్తితో ఉంది. ఆస్తుల నిర్వహణ కూడా ప్రభుత్వం చేతికి వస్తే ఆర్థికంగా భారం కూడా ఉండదని తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో మెట్రో నిర్వహణ ఆర్థిక భారం అవుతుందని. ప్రాజెక్టు కోసం భారీగా పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆర్థిక లాభాలు అనుకున్న స్థాయిలో లభించడం లేదని కంపెనీ ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే నిర్వహణ బాధ్యతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకరించాలనీ, ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ను ఏర్పాటు చేయాలని కోరింది. ఎందుకు భారం అవుతోంది? హైదరాబాద్ మెట్రోను నిర్మించడానికి ఒడు సుమారు 20,000 కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడి పెట్టింది. ప్రాజెక్టు ప్రారంభ దశలో మంచి ఆదాయం వస్తుందని కంపెనీ అంచనా వేసింది. కానీ వాస్తవంలో కొన్ని ప్రధాన సమస్యలు తలెత్తాయి. కోవిడ్ ప్రభావం ? మహమ్మారి సమయంలో ప్రయాణికుల సంఖ్య తీవ్రంగా పడిపోయింది. ఇంకా పూర్తిగా రికవరీ కాలేదు. ఆపరేషనల్ ఖర్చులు ఎక్కువ ? మెట్రో నడపడం, సిబ్బందికి వేతనాలు, విద్యుత్ ఖర్చులు, నిర్వహణా వ్యయాలు అన్నీ భారీగా పెరుగుతున్నాయి. అంచనాలకు తగ్గ ప్రయాణికులు ? రోజుకు 10?12 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా. కానీ ఇప్పటికీ 5?6 లక్షల మందికి మించి ప్రయాణికులు లేరు. రుణ భారం ? ప్రాజెక్టు కోసం తీసుకున్న అప్పులు, వాటిపై వడ్డీలు కంపెనీకి భారమవుతున్నాయి. ఈ కారణాల వల్లకి నిర్వహణలో ఆర్థిక ఒత్తిడి పెరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర. ప్రస్తుతం మెట్రో ప్రాజెక్టు పూర్తిగా పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్‌లో నడుస్తోంది. ఇందులో ప్రభుత్వాలు భూసేకరణ, అనుమతులు, పాలసీ మద్దతు వంటి సహకారం అందించాయి. కానీ ఆర్థికపరంగా మొత్తం బాధ్యతదే. ఇప్పుడు పరిస్థితులు మారడంతో, కోరుతుంది. నిర్వహణను ప్రభుత్వాలు స్వీకరించాలి. ఒక స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటు చేసి దానిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అలాగే భాగస్వాములుగా ఉండాలి. దీని ద్వారా ప్రాజెక్టు కొనసాగింపు, అభివృద్ధి సజావుగా సాగుతుంది. ఒక ప్రత్యేక వాహకం ఏర్పాటు చేస్తే అనేక లాభాలు ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం ? ప్రభుత్వాల మద్దతుతో నిధులు సమకూరుతాయి. పబ్లిక్ ఇంటరెస్ట్ ప్రాధాన్యం ? లాభాల కంటే ప్రజా సేవలకు ప్రాముఖ్యత ఉంటుంది. విస్తరణ సులభతరం ? భవిష్యత్‌లో కొత్త కారిడార్లు, లింకులు సులభంగా నిర్మించవచ్చు. ప్రజల నమ్మకం పెరుగుతుంది ? ప్రభుత్వ భాగస్వామ్యం ఉండటం వల్ల మెట్రో సేవలపై విశ్వాసం పెరుగుతుంది. భవిష్యత్‌లో పరిష్కార మార్గాలు. హైదరాబాద్ మెట్రో దీర్ఘకాలంలో.. విజయవంతం కావాలంటే కొన్ని చర్యలు అవసరం. ప్రయాణికుల సంఖ్య పెంచడం ? బస్సులు, మెట్రో, ఓటూ మధ్య ఇంటిగ్రేషన్ బలోపేతం చేయాలి. రాజకీయ మద్దతు ? కేంద్రం, రాష్ట్రం కలిసి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించాలి. ఆదాయ వనరుల విస్తరణ ? టికెట్ ధరల కంటే, ప్రకటనలు, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, కమర్షియల్ స్పేస్‌ల ద్వారా ఆదాయం పెంచాలి. సాంకేతికత వినియోగం ? స్మార్ట్ కార్డ్, మొబైల్ యాప్‌లు, డిజిటల్ టికెట్టింగ్ ద్వారా సౌకర్యాన్ని పెంచాలి. హైదరాబాద్ మెట్రో నగరానికి ప్రాణాధారం వంటిది. కానీ దాని నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరించకపోతే, భవిష్యత్‌లో ఇది పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంది. ఒడు లేఖ ద్వారా వచ్చిన సంకేతం స్పష్టమే ? ఒక ప్రైవేట్ కంపెనీకి మాత్రమే ఇది భారం అవుతోంది. కాబట్టి కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకుని ఏర్పాటు చేస్తే, మెట్రో ప్రాజెక్టు మరింత స్థిరత్వం పొందుతుంది.

# రాజగోపాలరెడ్డి ఫ్రస్టేషన్ ఎందుకో...



నల్గొండ : కొంతకాలంగా తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమయం దొరికిన ప్రతిసారి తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వంపై మండిపడుతున్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను విభజిస్తున్నారు. ప్రభుత్వ పథకాలలో అవినీతిని ఎండగడుతున్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఎప్పటికప్పుడు తనదైన శైలిలో విమర్శలు చేస్తున్నారు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం ఆయనకు మంత్రి పదవి ఇవ్వకపోవడమే.మంత్రి పదవి ఇస్తానని కాంగ్రెస్ పార్టీ తనకు హామీ ఇచ్చిందని.. ఆ తర్వాత దానిని విస్మరించిందని రాజగోపాల్ రెడ్డి ఇటీవల తరచూ ఆరోపిస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని ఆశ చూపి ఇలా మోసం చేయడం ఎంతవరకు కరెక్ట్ అని ఆయన పరోక్షంగా పేర్కొంటున్నారు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఆయన మొహమాటం లేకుండా బయటపెడుతున్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే కీలక వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. పదవులు ఎలాగో ఇవ్వలేదు కనీసం నియోజకవర్గం అభివృద్ధికి నిధులు అయినా ఇవ్వండి అంటూ వ్యాఖ్యలు చేశారు. పదవులు మీకే పైసలు మీకే అని కొద్దిరోజుల క్రితం అన్నాను... ఎవరినన్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి ని అన్నాను తెలుసు కదా అని కార్యకర్తలతో కోమటిరెడ్డి అన్నారు. మన మునుగోడులో నియోజకవర్గంలో రోడ్డు కాంట్రాక్టర్లకు సిసి రోడ్డు కాంట్రాక్టర్లకు ఒక్క రూపాయి నిధులు కూడా రావడం లేదు. నేను మంత్రి దగ్గర పోయి అడిగినా కూడా రాలే.. వందసార్లు తిరిగినా రాలేదు అంటూ ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టర్లు వలిగొండ చౌటుప్పల్ రోడ్డు చేయడం లేదు... పని చేయమంటే కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించమని అంటున్నారు అన్నారు కోమటిరెడ్డ రాజగోపాలరెడ్డి. బిల్లు ఏమో నా చేతిలో లేదు...ముఖ్యమంత్రి చేతిలో ఉంటుంది. నేను ముఖ్యమంత్రిని విమర్శించలేదు.. పార్టీని విమర్శించలేదు..కానీ ప్రజలు నన్ను పని చేయమని అడుగుతున్నారు. పదవులలో మీరే ఉంటారు..పైసలూ మీరే తీసుకుంటారు. మీ నియోజకవర్గాలకు పైసలు పోతున్నాయి... కనీసం నాకు పదవి ఇవ్వనందుకు మా నియోజకవర్గానికి డబ్బులు అయినా ఇవ్వండి అని కోమటి రెడ్డి విమర్శించారు. నన్ను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేయకండి.. మునుగోడు నియోజకవర్గం సహకరించండి అంటూ విజ్ఞప్తి చేశారు. ప్రజలు కోసం తనకు అన్యాయమైనా పర్వాలేదన చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచివారిని ఎన్నుకోండి... నాతోపాటు ఉంటే నేను పోరాడుతాను.. మళ్లీ ఎక్కడికైనా పోతే రమ్మంటే మళ్ళీ డబ్బులు అడిగే వారిని ఎన్నుకోకుండా మంచివారిని ఎన్నుకోండి అని అక్కడ కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు..వర్షాలు కురిసి ప్రజలు ఇబ్బంది పడుతుంటే.. శాసనసభలో తాను ఉండలేనని వ్యాఖ్యానించారు రాజగోపాల్ రెడ్డి.. ఇక గ్రూప్ 1 వ్యవహారంలోనూ రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నేపాల్ తరహాలోనే యువత తిరగబడి ప్రభుత్వాన్ని కూల్చివేయడం ఖాయం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదని.. నిరుద్యోగులను గాలికి వదిలేయవద్దని.. వారికి దారి చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను భారత రాష్ట్ర సమితి అనుకూల సోషల్ మీడియా విభాగం వారు విపరీతంగా సర్కులేట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులను సొంత పార్టీ నేతలు విమర్శిస్తున్నారని.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవంలోకి రావాలని.. ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచిస్తున్నారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందని.. ప్రజల సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం.. హంగు ఆర్భాటాలు చేయడం వెనక ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు.మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం పై సంచలన వ్యాఖ్యలు చేసిన సొంత పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి..నేపాల్ తరహాలో యువత తిరగబడి మన ప్రభుత్వాన్ని కూల్చేయడం ఖాయమంటూ సంచలన వ్యాఖ్యలు.నిరుద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వం మనుగడ సాధించలేదు.

## కాంగ్రెస్‌కు వరుస కష్టాలు

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో యూరియా కొరత తీవ్ర సమస్యగా మారింది.ఎక్కడ చూసినా రైతుల క్యూలు కనిపిస్తున్నాయి. రైతులకు సరైన సమాచారం ఇవ్వడంలోనూ ప్రభుత్వం విఫలమయింది. తెలంగాణలో బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోసం 42% రిజర్వేషన్ కూడా సమస్యగా మారింది. కామారెడ్డి డిక్లరేషన్ లో రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఇప్పుడు ఆ హామీని నెరవేర్చలేకపోతున్నారు. ఇక బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వచ్చిన అంశంలోనూ ప్రభుత్వం ఇక్కట్లు పడుతోంది. స్పీకర్ అక్టోబర్ 31లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. మేము బీఆర్ ఎస్ లోనే ఉన్నాం, కాంగ్రెస్‌లో జాయిన్ కాలేదు అని ఎమ్మెల్యేలంటున్నారు. అయితే ప్రజల్ని ఎలా మోసం చేస్తారని బీఆర్‌ఎస్ ప్రశ్నిస్తోంది. సహజంగా కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకత పెరిగితే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్‌ఎస్, కేసీఆర్‌కు అనుకూలతగా మారాలి. కానీ ప్రస్తుతం బీఆరెస్ పార్టీ పై కానీ, కేసీఆర్ పై కానీ అంతగా సానుకూలత రావడం లేదన్న అభిప్రాయం రాజకీయవర్గాల్లో వినిపిస్తోంది. దీనికి కారణం ప్రజా సమస్యలపై బీఆర్‌ఎస్ పోరాటం చేయకపోవడమే. ఇటీవల జగదీష్ రెడ్డి కూడా ఇదే చెప్పారు. తాము ఇంకా ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదన్నారు. కాంగ్రెస్ కు ఉన్న ఇలాంటి పరిస్థితిని బీఆర్‌ఎస్ ఇంకా పూర్తి స్థాయిలో పొలిటికల్ గా బలపడేందుకు ఉపయోగించుకోలేకపోతున్నారు. దానికి కారణం పార్టీ అధ్యక్షుడు ఇంకా బయటకు రాకపోవడం అనుకోవచ్చు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాటు తిరుగులేని అధికారం అనుభవించిది. తమ చేతి నుంచి జారిపోదనుకున్న అధికారం జారిపోవడంతో నిరాశ నిస్పృహలకు గురైంది. ఇప్పటికీ తేరుకుంటున్న సూచనలు కనిపించడం లేదు. కుటుంబంలో ఎర్పడిన కలహాలు.. కేసీఆర్ ఇంకా బయటకు రాకపోవడం వంటి కారణాలతో బీఆర్‌ఎస్ నేరుగా ప్రజాభిమానాన్ని పొందలేకపోతోంది. ఇప్పుడు బీఆర్‌ఎస్ ను కేటీఆర్ నడుపుతున్నారు. అందుకే బీఆర్‌ఎస్ ప్రతిపక్ష పాత్ర కొత్తగా పోషిస్తోంది. కొత్త మార్గంలో వెళ్తోంది. ఎక్కువగా సోషల్ మీడియాపై దృష్టి కేంద్రీకరిస్తోంది.ఫలితంగా అనుకున్నంత ఎఫెక్ట్ రావడం లేదు.

## ఆయిల్ ఫామ్ రైతులకు మహర్దశ


-మొదటిపేజీ తరువాయి

మంత్రి తుమ్మల మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి లాంగ్ విజన్ తో నర్మేట్ట పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టామని, దేశంలోనే తొలి సారిగా అత్యాధునిక టెక్నాలజీ తో ఫ్యాక్టరీ నిర్మాణం చేసినట్లు తెలిపారు.ఆయిల్ ఫామ్ సాగు తో దీర్ఘకాలిక లాభాలు ఉంటాయని,అంతర పంటల సాగుతో అదనపు లాభాలు రైతులకు లభిస్తాయని తెలిపారు.దేశంలోనే ఆయిల్ ఫామ్ సాగులో తెలంగాణ మొదటి స్థానంలో నిలవనుందనీ మంత్రి తుమ్మల ధీమా వ్యక్తం చేశారు.రాష్ట్రం ఆర్థిక భారం పడిన సరే రైతులకు లాభం జరగాలని ముఖ్యమంత్రి గారి ఆకాంక్ష కి అనుగుణంగా నిర్మాణం పూరయ్యిందన్నారు.ఇక్కడ కాయ నుంచే కాకుండా, విత్తనాల నుంచి కూడా ఆయిల్ తీసే విధానం కూడా ఉందన్నారు.ఫ్యాక్టరీ కి కావలసిన విద్యుత్తుని, ఆయిల్ ఉత్పత్తిలో వెలువడే వ్యర్థాలతో ఇక్కడే తయారు చేయడం జరుగుతుందనీ తెలిపారు.స్థానిక రైతులతో మాట్లాడిన మంత్రి వారి సమస్యలు, సాగు చేసే విధానం అడిగి తెలుసుకున్నారు.రైతులకు ట్రాన్స్ పోర్టు చార్జీలు చెల్లింపు లో జాప్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా స్పందించిన మంత్రి గారు ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయిల్ ఫామ్ పంట సాగు ఇంకా ఎక్కువ పెరిగేలా శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఆదర్శ రైతులతో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు.రైతులు సరైన సమయంలో సరైన ఎరువులు వాడేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.పంట దిగుబడికి వచ్చేలోపు అంతర పంటగా కోకో,జాజి,మెకడామియం, మునగ లాంటి పంటలు వేసుకోవడం వల్ల రైతులకు అదనంగా లాభం చేకూరుతుందని మంత్రి తుమ్మల తెలిపారు. పాత రకం పంటలైన వరి, మొక్కజొన్న, ప్రత్తి , మిరప లాంటి పంటలకి ప్రకృతి విపత్తులు వల్ల పంట నష్టం,మరియు పంటని అమ్ముకోవడంలో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ ఆయిల్ ఫామ్ పంట రైతు ఇంటి వద్ద నుంచే నిర్ణిత ధరతో నేరుగా అమ్ముకోవచ్చని, దానికి సంబంధించిన డబ్బులు కూడా 3 రోజుల్లోనే రైతు ఖాతాల్లో జమ అవుతాయని అన్నారు.ప్రస్తుతం 19107 రూపాయలు ఉన్న ఉన్న ధర, త్వరలో 20000 గా అవ్వాలని, రైతులు అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారుగెల సైజు పెద్దగా, ఆకు సైజు చిన్నగా ఉండేలా మేలురకం మొక్కలని ఎంత ఖర్చు అయిన రైతులకి అందించి పంట సాగు,మరియు దిగుబడి పెంచేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు.ఫ్యాక్టరీలో మిగిలి ఉన్న చిన్న చిన్న పనుల్ని త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు.

## మహిళలకు వడ్డీ లేని రుణాలు

**హైదరాబాద్** హైదరాబాద్ లో గత పదేళ్లనుంచి వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక తిరిగి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ప్రణాళిక తో ముందుకెళ్తున్నాం. సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామంటే అందరూ నవ్వారు. మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. హైదరాబాద్ లో 50,764 గ్రూపులున్నాయి, ఐదు లక్షలకు పైగా సభ్యులున్నారు. త్వరలో మరిన్ని మహిళా గ్రూపులు పెంచి, వారందరికీ రుణాలు అందిస్తాం. ఈరోజు 41 కోట్ల 51 లక్షల వడ్డీ లేని రుణాలు మహిళలకు అందిస్తున్నాం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే 8 వేల మంది మహిళలు లబ్ది పొందబోతున్నారు. భర్తతో పాటు భార్య కూడా కుటుంబ పోషణ చూసుకుంటుంది. చిరు వ్యాపారాలు చేసుకునే వారి నుంచి బస్సులు ఇప్పించే వరకు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తున్నాం. భవిష్యత్ లో మహిళలు బయట ఎక్కడికి వెళ్లి రుణాలు తీసుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఇచ్చే వడ్డీ లేని రుణాల వల్ల మహిళలు వ్యాపారస్తులుగా మారి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. శిల్పారామం లాంటి ప్రాంతాల్లో మహిళా గ్రూప్ సభ్యులు షాప్స్ నిర్వహిస్తున్నారు. 150 బస్సులు ఆర్టీసీ లో మహిళలు పెట్టారని అన్నారు. త్వరలో వడ్డీ లేని రుణాలు ఇచ్చి మరో 450 బస్సులు ఆర్టీసీ లో పెట్టేలా ప్లాన్ చేస్తుంది ప్రభుత్వం. పేదలందరికీ పది లక్షల వరకు ఏ కార్పొరేట్ హాస్పిటల్ కి అయినా వెళ్ళి వైద్యం పొందేలా ఆరోగ్యశ్రీ ను తీసుకొచ్చాం. రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం ఇస్తున్నాం. పది సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు రాలేదు. మహిళలు ఆర్థికంగా బలంగా నిలబడితే కుటుంబం బాగుంటుంది. అర్హులైన ప్రతీ ఒక్కరికీ వడ్డీలేని రుణాలు అందిస్తామని అన్నారు.

## రేవంత్‌రెడ్డికి కిషన్‌రెడ్డి ఫోబియా



**హైదరాబాద్:** సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిసారి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని నిందించడం మానుకోవాలని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌గా ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి భాజపా ఫోబియాతో పాటు కిషన్‌రెడ్డి ఫోబియా కూడా అంటుకుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఉద్యోగులకు జీతాల డబ్బులు ఇవ్వలేని రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి వెయ్యి కోట్లు ఎలా ఇస్తారని నిలదీశారు. "విద్యా వ్యవస్థ పూర్తిగా దుర్భర పరిస్థితుల్లోకి వెళ్లింది. రేవంత్ రెడ్డికి దిల్లీకి వెళ్లడమే సరిపోతోంది. శ్యామ్ పిట్రోడా ట్రైనింగ్ ఇవ్వడం వల్లే రాహుల్ గాంధీ అలా తయారయ్యారు. ఓట్ల చోరీ అనే కొత్త నాటకాన్ని తెరమీదకు తెచ్చి దేశ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. బోగస్ ఓట్లు వేరు.. ఓట్ల చోరీ వేరు. ఈ చిన్న విషయం కూడా తెలియని రాహుల్ గాంధీ ఓట్ల చోరీ అంటారు.. హైడ్రోజన్ బాంబ్ అంటారు.. ఇంకేదో అంటున్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ప్రకారమే కాళేశ్వరంపై పీసీ ఘోష్ విచారణ చేపట్టింది. కమిషన్ విచారణలో నిందితులు ఎవరన్నది తేల్చిందా? రాజకీయ నేతలను ఎవరినైనా అరెస్ట్ చేశారా?" అని రామచందర్‌రావు ప్రశ్నించారు

## సంపాదకీయం

# ఏకపక్షానికి 'సుప్రీం' బ్రేక్!

వివాదాస్పదమైన వక్ఫ్ బోర్డు సవరణ చట్టం- 2025లోని కొన్ని కీలక సెక్షన్లను నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల వెలువరిం చిన మధ్యంతర తీర్పు ఏకపక్షంగా ముందుకెళుతున్న మోడీ సర్కారుకు గట్టి ముకుతాడు. ముస్లింల మేలు కోసమే ఈ చట్ట సవరణ చేపట్టామని గట్టిగా సమర్థించుకున్న ఎన్డీయే ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ గత ఏప్రిల్‌లో 72 పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీంకోర్టు వాటిని విచారణకు స్వీకరించి, కేంద్రం నుంచి వివరణ కోరినప్పుడు- ఆ పిటిషన్లకు విచారణార్హతే లేదని మోడీ ప్రభుత్వం తన అఫిడవిట్‌లో పేర్కొంది. చట్టం అమలుపై ఎట్టి పరిస్థితుల్లోనూ స్టే ఇవ్వరాదని, అది శాసనాదికారాల్లో కోర్టులు అనవసర జోక్యం చేసుకోవటమే అవుతుందని దూకుడుగా వాదించింది. కానీ, సుప్రీం ధర్మాసనం వాటిని తోసిపుచ్చింది. రెండు వైపులా సుదీర్ఘమైన వాదనలు విన్నది. వక్ఫ్ అధికారాల్లో మితిమీరిన జోక్యం చేసుకోవటానికి వీలున్న కొన్ని కీలకమైన అంశాలపై స్టే విధించింది. ప్రతిపక్ష పార్టీలూ, వక్ఫ్ పరిరక్షణ సంస్థలూ ఈ మధ్యంతర తీర్పును స్వాగతించగా, చట్టం మొత్తాన్ని నిలిపివేయకపోవడం ప్రభుత్వ విజయమేనని బీజేపీ చెప్పుకొంది. అన్ని మతాల వలె ఇస్లాంలోనూ ధార్మిక అవసరాలకు ఉపయోగించటానికి ఆయా కాలాల్లో ప్రజలూ, పాలకులూ భూములను, ఇతర ఆస్తులను దానం (వక్ఫ్) ఇవ్వటం ఆనవాయితీగా ఉంది. ఈ విధంగా సమకూరిన ఆస్తులు ముస్లిం పెద్దలతో కూడిన వక్ఫ్ బోర్డు సంరక్షణలో ఉంటాయి. ఉద్దేశిత అవసరాలకు వాటిని వినియోగించే పూర్తి హక్కు, అధికారమూ ఆ బోర్డు కలిగి ఉంటుంది. లక్షలాది ఎకరాలు వక్ఫ్ బోర్డుల ఆధీనంలో ఉన్నాయని, ఇది చాలా అన్యాయమని బీజేపీ, దాని పరివార సంఘాలూ చాలా ఏండ్లుగా దుష్ప్రచారం చేస్తున్నాయి. అందుకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం వక్ఫ్ చట్ట సవరణ చేపట్టి, కొన్ని అభ్యంతరకరమైన నిబంధనలను చేర్చింది. ఈ చట్ట సవరణలు ఏకపక్షంగానూ, వివక్షతోనూ ఉన్నాయని ప్రతిపక్ష పార్టీలు, ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర సంస్థలూ తీవ్రంగా వ్యతిరేకించాయి. 1923 నుంచి అమల్లో ఉన్న వక్ఫ్ బోర్డు చట్టాలను, నిబంధనలను పరిగణనలోకి తీసుకొని మధ్యంతర తీర్పు ఇస్తున్నట్టు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆస్తిని దానం చేసే వ్యక్తి కనీసం ఐదేండ్లు ఇస్లామ్‌ని పాటించి ఉండాలనే నిబంధన మీద సుప్రీం స్టే విధించింది. ఇస్లాం అవలంబనను ఏ విధంగా గుర్తిస్తారో విధి విధానాలు రూపొందించేదాకా దాని అమలు నిలిపేయాలని పేర్కొంది. వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతర సభ్యుల సంఖ్య కేంద్ర బోర్డుల్లో నాలుగు, రాష్ట్ర బోర్డుల్లో మూడు మించరాదని చెప్పి, ముస్లిం సభ్యులే మెజారిటీ ఉండాలని స్పష్టపరిచింది, బోర్డు ఛైర్మన్‌గా వీలైనంత మేర ముస్లింనే నియమిస్తే మంచిదని సూచించింది. వక్ఫ్ వివాదాల్లో సవరణ చట్టం జిల్లా కలెక్టరుకు దఖలు పర్చిన అధికారాలను ధర్మాసనం పూర్తిగా నిలిపివేసింది. ఏ కార్యనిర్వాహక అధికారీ తీర్పులు ఇవ్వజాలదని, అది అధికారాల విభజన చట్టానికి విరుద్ధమని నొక్కి వక్కాణించింది. తద్వారా, వక్ఫ్ భూముల వివాదాలు చాలాచోట్ల ప్రభుత్వంతోనే ముడిపడి ఉన్నందున, కలెక్టరుకు నిర్ణయాధికారాలు అప్పగిస్తే అది అన్యాయానికి తావిస్తుందన్న పిటిషనర్ల వాదనను బలం చేకూరింది. వక్ఫ్ భూములు లేదా ఇతర ఆస్తులు కొన్ని సందర్భాల్లో ఎలాంటి అధికార పత్రాలూ లేకుండానే బోర్డుకు దఖలు పడతాయి. అన్నింటినీ రిజిస్ట్రేషన్ పరిధిలోకి తీసుకురావాలన్న సవరణ చట్టం నిబంధనను ధర్మాసనం బలపర్చింది. వక్ఫ్ బై యూజ్ తొలగింపును సమర్థించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసిహ్ ల ధర్మాసనం వెలువరించిన ఈ 128 పేజీల మధ్యంతర తీర్పు.. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష ధోరణిని, పక్షపాత వైఖరిని వేలెత్తి చూపిందనటంలో సందేహం లేదు. గత ఏప్రిల్ రెండో తేదీన వాదోపవాదాల మధ్య అర్ధరాత్రి రెండున్నర గంటల సమయంలో బిల్లును ఆమోదించటం, వెంటనే రాష్ట్రపతి గెజిట్ విడుదల చేసి, అమల్లోకి తేవటం, చట్టంపై ఊరూరా ప్రచారం చేయాలని పిలుపునివ్వటం ద్వారా రాజకీయ ఎజెండాగా దానికి బీజేపీ ఎంతటి ప్రాధాన్యాన్ని ఇస్తున్నదో అర్థమవుతోంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర తీర్పు ప్రజాస్వామ్యవాదులకు, సెక్యులర్ శక్తులకు కొత్త బలాన్నిచ్చింది. తుది తీర్పు కూడా ఇదే స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆశిద్దాం.

# ప్రకృతిని ఆరాధించే అపురూప పండుగ 'బతుకమ్మ'



తెలంగాణ అంటే బతుకమ్మ (బతుకు = జీవితం, అమ్మ = స్త్రీ లేదా తల్లి). బతుకమ్మ అంటే తెలంగాణ. బతుకమ్మ అంటే తల్లి దేవత సజీవంగా వస్తుందని, జీవిత దాత అని అభివర్ణిస్తారు. స్త్రీత్వానికి పోషక దేవతగా గౌరీ దేవిని ఆరాధిస్తారు. మహిళాలోకా ఇష్ట దైవమైన 'గౌరి (పార్వతి) అమ్మ' వారిని ఆటపాటలతో కొలుచుకునే పూల పండుగగా బతుకమ్మకు పేరుంది. ఊరు, వాడ ఆడపడుచులు అందరూ ఎక్క చోట చేరి పూల బతుకమ్మలను మధ్యలో అమర్చి వాటి చుట్టు చేరి సాంప్రదాయ పద్దతుల్లో పాటలు పాడుకుంటూ, నాట్యాలు చేస్తూ, బతుకమ్మ పండుగను వైభవోపేతంగా జరుపుకుంటారు. తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ప్రతీక. ప్రకృతి అందాలను ఆరాధిస్తూ, పుడమి చల్లి విశిష్టతను కీర్తిస్తూ, ఆనందాల తోరణాలను కట్టి, పడుచులంతా ఒక్క చోట చేరి జరుపుకునే 9 రోజులు జరుపుకునే పండుగగా బతుకమ్మకు గుర్తింపు ఉన్నది. ప్రకృతి సిద్ధంగా తెలంగాణ ప్రాంతాల్లో లభించే అందమైన, రంగు రంగుల పూలను సేకరించి బతుకమ్మలను పేర్చుతారు. చెలకలు, చేనుల్లో మొలిచే సహజ పువ్వులైన తంగేడు, గునుగు, గుమ్మడి, కట్ల పూలు, సీత జడ పూలు లాంటివి సేకరించి బతుకమ్మలను పేర్చి మధ్యలో గుమ్మడి పూవ్వును, గౌరమ్మను అమర్చి కొలుచుకుంటారు. తంగేడు పువ్వు శక్తికి, గుమ్మడి పువ్వు మంగళకరమైన సౌందర్యానికి ప్రతీకలుగా తీసుకుంటారు. బతుకమ్మ అంటే బతకనిచ్చే చల్లని అమ్మ అని అర్థం చేసుకోవాలి. ప్రతి ఏట మహాలయా అమావాస్య (పెత్రామాస లేదా పితృ అమావాస్య) రోజున 21 సెప్టెంబర్ 'ఎంగిలి పూల బతుకమ్మ'తో మొదలై తొమ్మిదవ రోజు 30 సెప్టెంబర్ 2025న 'సద్దుల బతుకమ్మ'తో ముగుస్తుంది. బతుకమ్మపై అమర్చిన పసుపుతో చేసిన గౌరమ్మను మహిళలు తమ మంగళ సూత్రాలకు పెట్టుకొని దీర్ఘ సుమంగళిగా ఉండాలని అమ్మ వారిని కోరుకుంటారు. తీరొక్క పూలతో చేసిన పెద్ద పెద్ద బతుకమ్మలను సమీప చెరువు వద్దకు చేర్చి, వలయాకారంలో నిలబడి, నెమ్మదిగా లయబద్దంగా కదులుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, కోలాటాలు ఆడుతూ, ఆటపాటలతో సంబరాలు చేసుకుంటారు. చివరకు సమీప చెరువుల్లో బతుకమ్మను నిమజ్జనం చేసి ప్రసాదాలు పంచి పెడతారు. ప్రతి రోజు ఒక నైవేద్యాన్ని తయారు చేసి దేవతకు సమర్పిస్తారు. 21 సెప్టెంబర్ 2025 రోజున 'ఎంగిలి పూల బతుకమ్మ'తో ప్రారంభమైన తొమ్మిది రోజుల పాటు 'అటుకుల బతుకమ్మ', 'ముద్దపప్పు బతుకమ్మ', 'నానే బియ్యం బతుకమ్మ', 'అట్ల బతుకమ్మ', 'అలిగిన బతుకమ్మ', 'వేపకాయల బతుకమ్మ', 'వెన్న ముద్దల బతుకమ్మ', 29/30 రోజున 'సద్దుల లేదా పెద్ద బతుకమ్మ' పండుగలను నిర్వహించుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రారంభ నేపథ్యం అతి పురాతనమైనది. ధర్మాంగుడు అనే రాజుకు వంద సంతానం కలిగిన పుట్టిన తర్వాత చని పోతుంటారు. దుఃఖంలో మునిగిన రాజు దంపతులకు లక్ష్మీ దేవి రూపంలో వందవ సంతానంగా ఆడ బిడ్డ జన్మిస్తుంది. ఆ చిన్నారి పలు అనారోగ్యాలను జయిస్తూ, మునుల నుంచి 'నవ్వు కలకాలం బతుకమ్మ' అంటూ దివించబడుతుంది. నాటి నుంచి నేటి వరకు తెలంగాణ ప్రాంతానికే ప్రత్యేకమైన పర్వదినాలుగా 'బతుకమ్మ' పండుగను జరుపుకుంటున్నారు. పూల రంగుల మేళవింపుతో ప్రతి ప్రాంతం బతుకమ్మ పూదోటగా గుబాళిస్తుంది. బతుకమ్మ పాటల్లో పల్లె అందాలు, ప్రకృతి పట్ల మమకారాలు, పంట చేల పట్ల ఆరాదణలు స్పష్టంగా కనిపిస్తాయి. బతుకమ్మ పాటల్లో పల్లెతనం, అమాయకత్వం, ఒక ప్రకృతి ఆరాధణ, ఒక కథ, ఒక సంస్కృతి, ఒక ఆశ, ఒక స్ఫూర్తి దాగి ఉంటాయి. బతుకమ్మ పండుగకు ముందు ఏడు రోజుల పాటు బొడ్డెమ్మ పండుగ జరుపుకుంటాం. పువ్వులు విరివిగా వికసించే కాలం, చెరువులు నిండు గర్భిణిలుగా కనిపించే కాలంలో వచ్చే బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల జీవన గీతికగా, సంస్కృతిక ప్రతీకగా నిలుస్తున్నది. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్‌గా పూల బతుకమ్మ సదా నిలుస్తున్నది, అందరి ఆనంద ఆరోగ్యాలకు కారణం అవుతున్నది నేలతో నీటితో మానవులకు ఉన్న అనుబంధాన్ని బతుకమ్మ చాటుతున్నది.

# తెలంగాణ ఉద్యమ ఆదిగురువు కొండా లక్ష్మణ్



భారత స్వాతంత్ర్య పోరాటంలో, ముల్కీ ఉద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక పోరాటంలో, తెలంగాణ 1969 నాటి తొలి, ఇటీవలి మలి దశ ఉద్యమాలలో కీలక పాత్రలు వహించిన, జీవితాంతం తెలంగాణ సమస్యలపై పోరాటం చేసిన తెలంగాణ పక్షపాతి దివంగత కొండా లక్ష్మణ్ బాపూజీ. ఏకకాలంలో నాలుగు భిన్నమైన, అంతర్గత సంబంధం కలిగి ఉన్న ప్రజాఉద్యమాలతో ఆయన జీవితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. అవి వరుసగా నిజాం వ్యతిరేక పోరాటం, వెనుకబడిన కులాల ఉద్యమం, చేనేత సహకారోద్యమం, ప్రత్యేక తెలంగాణోద్యమం. వాస్తవానికి తెలంగాణ ఉద్యమానికి ఆయన ఆది గురువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర వితం ముడివడి ఉన్నదని చెప్పడం సముచితం. 1969లో తొలి దశ పోరాటంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా తృణ ప్రాయంగా త్యజించిన త్యాగశీలి. తెలంగాణ వాసుల కష్టాలు తీరాలంటే, ప్రత్యేక రాష్ట్ర సాధన తప్ప వేరే మార్గం లేదని భావించి, అందుకు వివిధ మార్గాలలో నిరసన స్వరాలు వినిపించాడు. అలనాటి నిజాం సంస్థానంలో ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 27న కొండా లక్ష్మణ్ జన్మించాడు. చిన్నతనాన తల్లిని కోల్పోగా, ప్రాథమిక విద్య ఆసిఫాబాద్‌లో, హైదరాబాద్ లో న్యాయ శాస్త్ర విద్య పూర్తి చేసి, 1948లో న్యాయ వాద వృత్తి చేపట్టాడు. ఆనాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన వారి పక్షాన కేసులను వాదించి, గెలిపించే వాడు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నాడు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన , దేశంలోని అంతర్భాగమైన నిజాం ఏలుబడిలో ఉన్న తెలంగాణ, నిజాం నిత్య అకృత్యాలకు లోనైన దుస్థితిలో తెలంగాణ విమోచనోద్యమంలో క్రియా శీలక పాత్ర పోషించాడు. 1947 డిసెంబర్ 4న నిజాం ప్రభువు పై బాంబులు విసిరిన నారాయణరావు పవార్ బృందంలో కొండా లక్ష్మణ్ కూడా నిందితుడే. కొంతకాలం అజ్ఞాతుడుగా ఉన్నాడు. నిజాం నిరంకుశ పాలన పై నిప్పుల వర్షం కురిపిస్తూ, ఆయన పాలన అంతానికి, తిరుగుబాటు బావుటా ఎగురవేసి, తొలుదొలుత వ్యూహ రచన చేసింది బాపూజీయే. 1952 లో తొలిసారి ఆసిఫాబాద్ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించి, శాసనసభలో అడుగు పెట్టాడు. 1957లో చిన్న కొండూరు నుండి గెలుపొంది శాసనసన డిప్యూటీ స్పీకర్ గా బాధ్యతలు స్వీకరించాడు. 1962లో స్వల్ప తేడాతో ఓటమి పాలైనా, ప్రత్యర్థి అక్రమాలతో గెలిచారని కేసు పెట్టి, విజయం సాధించాడు. 1967లో భువనగిరి నుండి గెలిచాడు. 1957-60 వరకు ఉమ్మడి రాష్ట్రం డిప్యూటీ స్పీకర్‌గా, అనంతరం దామోదరం సంజీవయ్య క్యాబినేట్‌లో ఎక్సైజ్, చేనేత, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రిగా, బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంలో కార్మిక, సమాచార శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తర్వాత సీఎం పదవికోసం పీవీ నరసింహారావుతో పోటీ పడ్డాడు. సీఎం పదవి దక్కనందుకు గవర్నర్‌గా నియమిస్తామని నాటి ప్రధాని ఇందిరాగాంధీ పిలిచి చెపితే, సున్నితంగా తిరస్కరించాడు. కాసు బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రిత్వ ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా ఉంటూ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ పక్షపాతిగా ఉద్యమ ఉధృతి కోసం రాజీనామా చేశాడు. 1969 మార్చి 27న తన రాజీనామాను ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డికి అందజేసిండు. దాన్ని ఆమోదిస్తున్నట్లు సీఎం ప్రకటించిండు. ఈ రాజీనామా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఒక చారిత్రక మలుపు తిప్పిందని చెప్పవచ్చు. 1972లో భువనగిరి నుండి విజయం కైవసం చేసుకున్నాడు. 1973 లో పాములపర్తి వేంకట నరసింహారావు తదనంతరం ముఖ్యమంత్రి అయ్యే అవకాశం గడప తొక్కిన, ఇందిరా గాంధీ ఒప్పుకున్నా, నాటి హెూం మంత్రి ఉమా శంకర్ దీక్షిత్ పట్టు వల్ల వెంగళరా వు కు ముఖ్య మంత్రి అయ్యే ఛాన్స్ దొరికింది. 1958లో హుస్సేన్ సాగర్ తీరాన భూమి కొనుక్కుని జలదృశ్యం నిర్మించు కోగా, 2002 లో చంద్రబాబు ప్రభుత్వం దాన్ని నేలమట్టం చేయించగా , కోర్టు కెళ్ళి తనకు అనుకూల తీర్పు పొందాడు. చివరకు 97వ సంవత్సరంలో 2012 సెప్టెంబర్ 21న మరణించగా, జలదృశ్యంలోనే అంత్యక్రియలు జరిగాయి. 1952లో ముల్కీ ఉద్యమంతో తెలంగాణ కోసం పోరాటం ప్రారంభించి, ప్రత్యేక రాష్ట్రంకోసం తొలి రాజీనామా చేసి, 97 ఏళ్ల పండు ముదుసలి వయసులో, ఎముకలు కొరికిన చలిని లెక్క చేయక ఢిల్లీలో దీక్ష చేసి, గాంధీ మార్గంలో శాంతియుత పోరాటాన్ని ఎంచుకుని, బాపూజీ గా పిలువబడే కొండా లక్ష్మణ్, తన ఆస్తులను, జీవితాన్ని ధారబోసి, కొండంత గొప్ప వ్యక్తిత్వం, నిబద్ధత కలిగిన రాజకీయ ఆదర్శ నేతగా గుర్తింపు నొందాడు. 2000లో మలి దశ ఉద్యమం ప్రారంభించిన కేసీఆర్‌ను ప్రోత్సహించడమే కాదు సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను టీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చారు. ఇక్కడే తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. నాటి నుంచి అశోక్ నగర్‌లోని అద్దె ఇంటిలోనే కొండా లక్ష్మణ్ బాపూజీ నివసించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస ఉన్నంత వరకు చిత్తశుద్ధితో కృషి చేసి, మూడు తరాల వారధి ఉన్న తెలంగాణ రాష్ట్ర అలుపెరుగని, అవిశ్రాంత పోరాట యోధుడు బాపూజీ తెలంగాణ ప్రజానీకానికి ప్రాతఃస్మరణీయుడు.

# కలెక్టర్ పై ఆరోపణలను ఖండిస్తున్నాం





**– జిల్లా టీఎన్జీఓ అధ్యక్షుడు బొంకూరి శంకర్.**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి జిల్లా** పెద్దపల్లి జిల్లా నిరాధారమైన ఆరోపణలు చేయడానికి జిల్లా టీఎన్జీఓ చైర్మన్ బొంకూరి శంకర్ తీవ్రంగా ఖండించారు.రామగుండంలోని ఒక ఆశ్రమ పాఠశాల నిర్వాహకులు వారి సొసైటీకి 10 గుంటల భూమి కేటాయించడానికి జిల్లా సంక్షేమ అధికారి ద్వారా కలెక్టర్ డబ్బులు అడుగుతున్నారని ఆరోపించడాన్ని టీజ్యాక్ చైర్మన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎల్లప్పుడు ప్రజా సమస్యలు విద్యా ఉద్యోగాలు యువత భవిష్యత్తు వృద్ధుల సంక్షేమం వంటి అనేక అంశాలపై కృషి చేస్తున్నారని, కలెక్టర్ పై అసత్య ప్రచారం చేయడం ఉద్యోగుల మనో ధైర్యం దెబ్బ తీయడమేనని అన్నారు.కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ పాఠశాల, సంక్షేమ వసతి గృహాలు కేజీబీవీలలో విద్యార్థులకు తగిన వత్తులు రూపకల్పనకై అన్ని విధాల నిధులు విడుదల చేస్తూ నాణ్యమైన సౌకర్యాలు కల్పిస్తున్నారని, సీనియర్ సిటిజన్ జాకిట్ ప్రకారం కొడుకులు వారి వృద్ధులను తల్లిదండ్రులను సంక్షేమం చూడనట్లయితే వారిపై కఠినంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకుంటూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాల అమలుకు కలెక్టర్ ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు నిర్విరామంగా శ్రమిస్తున్న కలెక్టర్ పై ఆరోపణలు చేయడం పనిచేసే ఉద్యోగులు మన భావాలకు తీవ్రమైన భంగం కలుగుతుందని దీనిని జేఏసి పక్షాన ఖండిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వీర బుచ్చయ్య, మాధవి, రవీందర్, ప్రభాకర్, వాణిశ్రీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణంలో సాయి చందు జయంతి సందర్భంగా ఘన నివాళి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో వేద సాయిచంద్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ మార్కెట్ ఛైర్మన్ సింగం విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడమ సత్యం,కాటన్ మిల్ అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ సాయిచంద్ తెలంగాణ ఉద్యమ గలమని అన్నారు. తన పాట మాటతో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని స్వరాష్ట్ర కాన్సర్ వైపు నడిపిన గొప్ప కవి గాయకుడు సాయిచంద్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, మానవీయ విలువలు పెంపొందించడంలో సాయిచంద్ పాటల ప్రాధాన్యతను పలువురు వక్తలు గుర్తుచేశారు. ఆయన గళం ఉద్యమానికి శక్తినిచ్చిందను అన్నారు.కార్యక్రమంలో. బావండ్ల మధు, ఎముక జంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కళాకారులు బొజ్జన్న, రమేష్, మల్లేష్ తో పాటు స్థానిక నాయకులు మార్చాల మల్లేష్, సురేష్ గౌడ్, రామకృష్ణ, తాహెర్ అలీ, గోరెటి శ్రీను తదితరులు కూడా హాజరయ్యారు.

## సీఎంఆర్ పూర్తి చేసి మిల్లర్లకే ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్.**



**అగ్నిధారన్యూస్ వనపర్తి జిల్లా:** గత సీజన్లలో సీఎంఆర్ పూర్తి చేసి ఉండి, ఇపుడు బ్యాంకు గారంటీలు సమర్పించిన మిల్లర్లకే 2025-26 ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం కేటాయించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశమందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి 430 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ సారి 4.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పీపీసీ లకు వస్తుందని అంచనా ఉన్నట్లు చెప్పారు. ఈ సీజన్లో మిల్లర్లకు ఇబ్బంది లేకుండా క్లీనర్ లు ఏర్పాటు చేయించి ధాన్యం క్లీన్ గా, నిర్దేశించిన తేమ వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గత సీజన్లలో సీఎంఆర్ పూర్తి చేసి ఉండి, ఇపుడు బ్యాంకు గారంటీలు సమర్పించిన మిల్లర్లకే 2025-26 ఖరీఫ్ సీజన్లో వరి ధాన్యం కేటాయించడం జరుగుతుందని చెప్పారు. డీఫాల్టర్ లకు పెండింగ్ పూర్తి చేస్తేనే కొత్తగా ధాన్యం కేటాయించడం జరుగుతుంది అన్నారు. ఇక గత ఖరీఫ్ సీజన్ కి సంబంధించి పెండింగ్ సీఎంఆర్ ఇవ్వాల్సిన మిల్లర్లు నవంబర్ 12 తేదీ లోపు సమర్పించాలని ఆదేశించారు. మిల్లర్లు వారికి కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మాత్రమే ధాన్యాన్ని దింపుకోవాలని సూచించారు. సమావేశంలో పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాధ్, పౌర సరఫరాల సంస్థ డి ఎం జగన్మోహన్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బతుకమ్మ వేడుకలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:** అక్షర గ్రామర్ స్కూల్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ఆత్మను ప్రతిబింబించే అద్భుతమైన పండుగ "బతుకమ్మ" ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థినులు అందంగా పూలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ నృత్యం చేస్తూ సంప్రదాయాన్ని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని ఈ పండుగ ప్రత్యేకతలను వివరించారు.బతుకమ్మ వేడుక ద్వారా మన తెలంగాణ సంప్రదాయం, సంస్కృతి, మహిళా శక్తి, ప్రకృతి పట్ల గల ఆరాధనను విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ పూల పండుగ మాత్రమే కాదు, ప్రకృతి, పర్యావరణం, కుటుంబ బంధాలను కాపాడే సంస్కృతి. విద్యార్థులు ఈ సంప్రదాయాన్ని తెలుసుకోవాలి" అన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన టీచర్లకు పాల్గొన్న విద్యార్థులకు స్కూల్ యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు, సువర్ణ, ప్రవళిక, నాగలక్ష్మి, కృష్ణమ్మ, మనిషా, కవిత, షాజిదా, అస్మిత, అర్చన, చెన్నమ్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## గ్రామ ప్రజల భాగస్వామ్యం అభివృద్ధికి సోపానం

**స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధికి నాంది పలుకుతున్నట్టుగా ఉంటుందని,పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అని మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హి సేవ 2025 కార్యక్రమంలో భాగంగా కడ్తాల్ గ్రామంలో స్వచ్ఛంద ,సామాజిక కార్యక్రమాలలో పాల్గొని గ్రామస్తులకు పలు సూచనలు చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి పారిశుద్ధ్య నిర్వహణ మరియు ఇతర అంశాలపై అవగాహన కల్పించారు.మురుగు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించడమే కాకుండా, కాలుష్యం నివారించడం కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వాహన ఒక నిరంతర ప్రక్రియ అని గ్రామంలో ఎక్కడపడితే అక్కడ రోడ్లపై చెత్త వేయరాదని గ్రామపంచాయతీ సూచించిన మేరకు తడి - పొడి చెత్తను వేరు చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందించాలని కోరారు.అదేవిధంగా స్వచ్ఛత ఒక బాధ్యత మాత్రమే కాదు, మన సంస్కృతిని మరియు పర్యావరణాన్ని కాపాడడంలో కీలక పాత్ర వహిస్తుందని, శ్రమదానం కార్యక్రమంలో యువకులు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. గ్రామాలలో స్వచ్ఛత కదలిక, పరిసరాల పరిశుభ్రత తోటే సాధ్యమని అన్నారు. బతుకమ్మ మరియు దసరా పండుగల నేపథ్యంలో గ్రామంలో వీధిలైట్ల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బందిని కోరారు. ఉత్తమమైన పరిపాలన అందించడానికి గ్రామస్తులు గ్రామపంచాయతీ అధికారులకు సిబ్బందికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అల్లాజి,మాజీ వార్డు సభ్యులు కేశని మహేష్,బ్రహ్మచారి,వరికుప్పల సత్యనారాయణ, యువజన నాయకుడు కంబాల అంజి,శ్రీను,ఆశా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం ఆరోగ్య భారత్ నిర్మిద్దాం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా సేవా పక్షం 2025 లో భాగంగా వనపర్తి 8వ వార్డులోని మున్సిపల్ పార్క్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో, కో-కన్వీనర్ కడమంచి శివ నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని నిర్మూలించి, పరిశుభ్రతతో ఆరోగ్య భారత్ నిర్మాణానికి ప్రతి కుటుంబం సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కడమంచి ముత్యాలు ని సన్మానించారు. జిల్లా ఉపాధ్యక్షులు భాషటి శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్, పట్టణ కోశాధికారి కూన శ్రీకాంత్, వార్డు ఇంచార్జ్ చిన్న రాయుడు, శివ నరేష్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వనపర్తిలో చిన్నారుల బతుకమ్మ సందడి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**జిల్లా కేంద్రంలోని తపస్విని కిడ్స్ ప్లే స్కూల్ బ్రాహ్మణ విధి పాఠశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.రేపటి నుంచి పాఠశాల కు సెలవులు ఉండటంతో చిన్నారులు ఒకరోజు ముందుగానే బతుకమ్మను తయారు చేసి, పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి బతుకమ్మను అలంకరించి మధ్యలో ఉంచగా, చిన్నారులు చుట్టూరా తిరుగుతూ పూల పాటలతో వాతావరణాన్ని ఆనందభరితంగా మార్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించగా, పాల్గొన్న వారంతా పూల పండుగ ఆత్మస్ఫూర్తిని ఆస్వాదించారు.

## ఎమ్మెల్యే సహకారంతో జిల్లెల్ల గ్రామంలో సీ సీ రోడ్డు పనులు

**ప్రారంభించిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మకొండ రాములు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలం లోని జిల్లెల్ల గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిసి రోడ్డు పనులను జిల్ల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు గుమ్మకొండ రాములు కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇప్పటికే గ్రామంలో దాదాపు కోటిన్నర పైచిలుకు రూపాయల తో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, తిరుపతి గౌడ్,దేవాలయ చైర్మన్ రవి గౌడ్,నాయకులు తాడెం మల్లయ్య, ఎముక మహేష్,పట్టపర్ల పాండు గౌడ్, కుమ్మరి శ్రీరాములు, యార సురేష్, కుమ్మరి సాయి, కొమ్మగోని జంగయ్య, పర్వత్‌రెడ్డి, యార పర్శరాములు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**బాధితునికి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** హైదరాబాదులోనే ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి నివాసంలో వెల్దండ మండల కేంద్రానికి చెందిన గంటల రమేష్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కు ను ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ శివ, సమీర్, రాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తై బజార్ వేలం రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ దే.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల :** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల కూరగాయల మార్కెట్లో తై బజార్ వేలంను రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ లోని కూరగాయల, మాంసం మార్కెట్ ను శనివారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు చెందిన కూరగాయల వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని గమనించి తన హయాంలో విజిటేబుల్ మార్కెట్ తై బజారు వేలంను రద్దు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా అయన కూరగాయల విక్రేతలు, రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

# త్రిబుల్ ఆర్ తో సన్న చిన్నకారు రైతులకు అన్యాయం





## పాత రోడ్డు ప్రకారమే త్రిబుల్ ఆర్ రోడ్డు వేయాలి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో త్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ వలన బడుగు బలహీన వర్గాల రైతులు మరియు సన్న చిన్నకారు రైతుల పొలాలు కోల్పోవడం జరుగుతుంది పూర్తిగా నష్టపోవడం జరుగుతుందని మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతుల పొలాల దగ్గరికి వెళ్లి పరిశీలించి వాళ్లకి మనోధైర్యాన్ని కల్పించిన తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మండల మాజీ జెడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఈ సందర్భంగా ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో ఉన్న పాత రోడ్డు అలైన్మెంట్ ప్రకారమే త్రిబుల్ ఆర్ రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పొలం కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం కింద మార్కెట్ రేట్ కంటే పది రెట్లు ఎక్కువ కట్టించాలని డిమాండ్ చేశారు, రెవెన్యూ చట్టప్రకారం ప్రజాప్రయోజనం కోసం ఎవరైతే రైతుల పొలాలు కోల్పోతున్నారు వారికి పొలానికి పొలం లెక్కన రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం, కొంగరకలాన్, లో ఉన్న ప్రభుత్వ భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల పొట్ట గొట్టి ఈ రోడ్డు ఎవరి ప్రయోజనం కోసం వేస్తున్నారు ఏం బాగు చేయడానికి కోసం వేస్తున్నారు. ఈ రోడ్డు వలన ఏం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వానికి సవాల్ విసిరారు ప్రభుత్వం ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే రైతులకు అండగా ఉండి రైతుల కోసము న్యాయపరంగా సుప్రీమ్ కోర్టుకు పోయి పోరాటం చేసి రైతులకు న్యాయం చేకూరుస్తానని ఈ సందర్భంగా పొలాలు కోల్పోతున్న రైతులందరికీ ఉప్పల వెంకటేష్ హామీ ఇచ్చారు.నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్నో వందల ఎకరాలు ప్రభుత్వ భూమి రంగారెడ్డి జిల్లాలో ఎందరో రాజకీయ నాయకులు కబ్జాలు చేసుకున్నారు వారి నుంచి రికవరీ చేసి ఈ పొలం కోల్పోతున్న రైతులకు పొలం పంచి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ డిమాండ్ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో, జంగారెడ్డి పల్లి గ్రామ రైతులు, జూలపల్లి రాంపురం గ్రామ రైతులతో పాటు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్, తలకొండపల్లి సర్పంచ్ లలిత జోతయ్య, తుమ్మల కుంట సర్పంచ్ లక్ష్మనాయక్ తలకొండపల్లి మండల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# నేడే సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల పోరుబాట



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండిడ్:** తెలంగాణ రాష్ట్ర కంట్రిబూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సిపి ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయుల పోరుబాట శివాని కన్వెన్షన్ హాల్లో 11 గంటలకు ప్రారంభమవుతుంద ని జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యం.చంద్రకాంత్ , ఐ.టి సెల్ ఇంచార్జి గడ్డం వెంకటేష్ లు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ ,రాష్ట్ర కోశాధికారులు నరేష్ గౌడ్ లు, టీజీ ఈజెఏసి చైర్మన్ రాజీవ్ రెడ్డి, సెక్రటరీ జనరల్ విజయ్ కుమార్ ఉమ్మడి జిల్లాలోని నాగర్ కర్నూల్, వనపర్తి,జోగులాంబ గద్వాల్, నారాయణ పేట జిల్లాల సీపీఎస్ యూనియన్ బాధ్యులు హాజరవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ0లో 01.09.2004 రోజు లేదా తరువాత నియమితులైన ఉద్యోగ ఉపాధ్యాయు లందరూ సిపీఎస్ కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంలోకి వస్తారని, ఈ సభ విజయవంతం చేయాలని పత్రిక ముఖంగా కోరారు. జిల్లాలో సిపీఎస్ లో పెరుగుతున్న రిటైర్మెంట్ ఉద్యోగుల సంఖ్య, సిపీఎస్ విధానం రద్దు పాత పెన్షన్ అమలు మా ఏకైక డిమాండ్ అని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్ రెడ్డి, కృష్ణా రెడ్డి, జిల్లా బాధ్యులు రాఘవేందర్ రావు సత్యనారాయణ వినయ్ కుమార్ మురళి,మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు బాల్ రాజ్, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయ్,గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

## బాల్య మిత్రుల ఆర్థిక అండతో మధు కుటుంబానికి ధైర్యం.



**అగ్నిధార న్యూస్ చిన్నంబావి మండలం.** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మార్ గ్రామంలో స్నేహం అనేది కేవలం చదువుకునే రోజుల జ్ఞాపకాలే కే పరిమితం కాదు. మిత్రుడు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడటమే నిజమైన స్నేహం. అని మరోసారి నిరూపించారు. పెదమారూర్ గ్రామ పూర్వ విద్యార్థులు. పెద్ద మారూర్ గ్రామానికి చెందిన డి మధు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడం గ్రామంలోనే కాదు అతని బాల్య మిత్రుల హృదయాల్లోనూ తీవ్ర సోకాని నింపింది. టెన్త్ 2004-2005 బ్యాచ్ క్లాస్మేట్ మిత్రులు పెదమారూర్ గ్రామా జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన మధు స్నేహితులు ఈ విషాదకర వార్త విని ఒక క్షణం కూడా ఆగలేదు. వెంటనే అకాల మరణం చెందిన మధు కుటుంబానికి కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై మనసు స్పందించి పూర్వపు విద్యార్థులు సహృదయంతో ముందుకు వచ్చి 32 వేల 500. రూపాయలు సేకరించి ఈ సహాయాన్ని శనివారం గ్రామంలో మధు భార్య సునీతకు అందజేశారు. మిత్రుల అండతో కన్నీటి పర్యంతమైపోయిన భార్య సునీత తల్లి నరసమ్మ నా కుమారుడు లేకపోయినా మీరంతా మా బలగంగా నిలుస్తున్నారు అన్నారు. ఈ సందర్భంగా మధు చిత్రపటానికి పూలమాల వేసి కన్నీటి తో నివాళులర్పించారు ఒకే పాఠశాలలో చదివిన మిత్రుడు ఇక లేడు అన్న నిజాన్ని తట్టుకోలేకపోయినా మధు జ్ఞాపకాలను ఎప్పటికీ మర్చిపోలేం.కానీ అతని కుటుంబానికి అండగా నిలిచి మధు స్నేహాన్ని సజీవంగా ఉంచుతాం అన్నారు ఈ కార్యక్రమంలో స్నేహితులు సురేష్.శరత్ కుమార్ లోకేష్ యాదవ్.ఎండి షాలు.కల్వకోల్ రాఘవేంద్ర.కేతపాగ శివ. పెద్దగడ్డ చెన్నకేశవులు. విజయ్ కుమార్. పాల్గొన్నారు.

## శ్రీ వాసవి మాత అమ్మవారి ఆశీస్సులతో పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

ప్రత్యేక పూజలు చేసిన బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజ మరియు అభిషేక కార్యక్రమంలో పాల్గొన్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అనంతరం ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభం కానున్న శ్రీ దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలకు పాల్గొనవలసిందిగా ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయ రంగానికి రతన్ సింగ్ సేవలు మరువలేని

మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ లో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్ తండ్రి రతన్ సింగ్ ఇటీవల గుండెపోటుతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల చారి ట్రబుల్ ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్ కల్వకుర్తి పట్టణంలోని వారి నివాసానికి చేరుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తూ ఉపాధ్య రంగానికి ఎంతో కృషి చేశాడని గుర్తు చేశారు.అనంతరం బాలాజీ సింగ్ నీ పరామర్శించి కుటుంబ తన సాను భూతి ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ యద్మ సత్యం, రాచోటి శ్రీశైలం, కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మధు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గోపాల్ నాయక్, శ్రీశైలం గౌడ్, జ్యోతయ్య, దారమోని గణేష్, వహీద్ గుమ్మకొండ రాజు,పూరి రమేష్,వట్టేపు కిషోర్, ఖాదర్, సాదిక్,సురేష్ గౌడ్,దేవయ్య కృష్ణ, హనుమంతు నాయక్,వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కల్వకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండిడ్:** మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయులు మరియు విద్యార్థు లు కలిసి ఘనంగా చేసుకోవడం జరిగింది. బతుకమ్మ పాటలతో సాంస్కృతిక విన్యాసాలు కోలాటం బొడ్డెమ్మ ఇతరత్రా ఆటలు ఆడుతూ విద్యార్థులు సంతోషంగా గడిపారు. తరువాత బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి ఉపాధ్యాయులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య బి.మల్లేష్, కె. వెంకటయ్య, కె.సికిందర్, తుకారాం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక అంశాలపై పట్టు సాధించాలి

కె ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండిడ్:** మహమ్మదాబాద్ లో శనివారం రోజు బీజేపీ మండల నాయకులు సేవ దివాన్ 2025 కార్యక్రమం లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. బీజేపీ జిల్లా నాయకులు కురువ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ పరీక్షలతో పాటు వివిధ సామాజిక. దేశభద్రత. అభివృద్ధి పై అవగాహనా కలిగి ఉండాలి.ఉన్నత ఉద్యోగాలు పొంది మన. తల్లిదండ్రులకు. గురువులకు గ్రామానికి ఆదర్శంగా ఉండేలా కష్టపడి చదవాలని కొరరారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో. బాలికల ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటిల్లో పాల్గొన్న విద్యార్థులకు కె ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసి ఆర్థిక సహాయం చేశారు.విశ్వహిందూ పరిషత్ నాయకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాంటి పోటీలు నిర్వహిస్తాం అని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు ముస నరసింహ, ప్రధాన కార్యదర్శి నవీన్,బీజేవైఎం అధ్యక్షులు హరి ప్రసాద్, విహెచ్పి నాయకులు కోమిరే దస్తయ్య, శివకుమార్,మధు, ఆంజనేయులు, వినయ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు. జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం పట్ల కట్టుబడి ఉన్నాం

## రామగుండం డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం పట్ల రామగుండం నగర పాలక సంస్థ అన్ని చర్యలు తీసుకుంటున్నదని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ పారిశుద్ధ్య సిబ్బందికి అల్లూరు పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్నప్పుడు వ్యక్తిగత రక్షణ కొరకు నగర పాలక సంస్థ ఇచ్చిన జాకెట్ చేతి తొడుగులు, పాద రక్షలు ధరించాలని అన్నారు. కాగా అంతకుముందు సంతోష్ నగర్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించారు. నగర పాలక సంస్థ పారిశుద్ధ్య వాహనాలకు ఇవ్వకుండా బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణంఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ అల్లూరు ఆరోగ్య కేంద్రం వైద్యులు దీవెన శ్రావణ్ వార్డు అధికారి సాహిత్య , స్వచ్ఛ భారత్ మిషన్ కన్సల్టన్సీ ప్రతినిధులు శివ కృష్ణ కరుణాకర్ మహేంద్ర సానిటరీ జవాన్ సారయ్య ఆర్ పి లు నాగమణి రమ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొందస్తు బతుకమ్మ వేడుకలు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్**ముందస్తు బతుకమ్మ వేడుకలను పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం ప్రారంభించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మమత రెడ్డి హాజరై, పాఠశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ వేడుకలో పాల్గొని బతుకమ్మ ఆడారు. అనంతరం మమత రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగను తెలంగాణలో ప్రతి అడిబిడ్డ అంగరంగ వైభవంగా జరుపుకునే పండుగలలో అతి పెద్ద పండుగ అని అన్నారు. ఈ పండుగను మన తెలంగాణలో ఘనంగా 9 రోజులు సంతోషంగా ప్రతి అడిబిడ్డ జరుపుకుంటారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ సిబిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో లబ్ధిదారులకు సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత





## మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం లోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన ఎల్లమ్మ, కల్పన అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 1) గంగాపురం ఎల్లమ్మ భర్త గంగపురం రాములయ్య 16,000 వేలు 2) పబ్బు కల్పన తండ్రి పబ్బు మల్లయ్య గౌడ్ కి 22,500 వేలు మంజూరు కావడం జరిగింది. చెక్కులను మార్కెట్ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ బాధితుల కుటుంబ సభ్యులకూ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి మార్కెట్ డైరెక్టర్ కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నా నాయకులు గుద్దటి లక్ష్మారెడ్డి, వరికుప్పల ఆంజనేయులు, నెంట శ్రీను, గంగాపురం శ్రీను, శివ ధనుష్, హరిలాల్ నాయక్, తిరుపతి నాయక్, లచ్చిరాం రామ్ నాయక్, శ్రీను నాయక్, నవీన్ నాయక్, లక్ష్మినారాయణ, కొండల్, రాములు,కృష్ణయ్య, అజార్, సుధాకర్, వెంకటేష్, అనిల్ కుమార్, చంద్ర శేఖర్, ప్రశాంత్, శ్రీను, కొండల్, పాండయ్య గౌడ్, రమేష్,బాలయ్య, అంజయ్య మదవులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## నిఫా రాష్ట్ర అవార్డుకు చందనగిరి ప్రమీల ఎంపిక



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ యాక్టివిట్స్ (నిఫా) 2025 తెలంగాణ రాష్ట్ర అవార్డుకు పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల ఎంపికయ్యారు. చందనగిరి ప్రమీల తెలంగాణలోని రామగుండం కేంద్రంగా సమతా గ్రంథాలయం ద్వారా విద్యార్థుల్లో, యువతలో పుస్తక పఠనం తోపాటు, సమతా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలకు ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు నిఫా ఫౌండర్ చైర్మన్ ప్రీత్పాల్ సింగ్ పన్ను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ అవార్డును సెప్టెంబర్ 21న దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రమీల అందుకోనున్నారు. ప్రమీల– నగేష్ దంపతులు చేస్తున్న నిస్వార్థ సేవలకు అవార్డు ఎంపిక చేసినందుకు పలువురు ప్రజాసంఘాల నాయకులు, సమతా సైనిక దళ్, సమత ఫౌండేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మొక్కలు నాటండి

### తల్లిలాగా కాపాడండి

### జగిత్యాల డి. ఎఫ్. వో రవి ప్రసాద్

**జగిత్యాల, సెప్టెంబర్ 20:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలను నాటడమే కాకుండా కన్న తల్లిలా కాపాడుకోవాలని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ అన్నారు. శనివారం కల్లెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో కేంద్ర ప్రభుత్వ పథకం ఏక్ పేడ్ అప్నే మాకే నాంపే లో భాగంగా వంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికియ్ ముఖ్య అతిధిగా హాజరైన డి. ఎఫ్. వో మాట్లాడారు. పర్యావరణ అసమతుల్యతతో మానవాలికి ముప్పు తొలిగిపోలేదన్నారు. ఓజోన్ పోర పై కార్బన్ మోనాకసైడ్ ప్రభావం ఇంకా పడుతూనే ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ తమందరి బాధ్యత గా భావించి విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అప్నే మాకే నాంపే ఏక్ పేడ్ అనే అద్భుత పథకాన్ని తెచ్చిందన్నారు. తల్లిని ఎంతగా ప్రేమిస్తామో అదే తరహాలో నాటిన మొక్కను ప్రేమిస్తూ పెంచి పెద్దగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపివో, స్పెషల్ ఆఫీసర్ రవిబాబు, ఆ పాఠశాల హెచ్. ఎం. స్వరూపారాణి, ఉపాధ్యాయులు రమేష్, తోపాటు పలువురు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

### ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి

**జగిత్యాల :** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితా రాణి సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవిత రాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు భోజనంలోఒక పూటచిరు ధాన్యాలుతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అభా కార్డు, అపార్ కార్డు జనరేట్ చేసి వాటి ప్రాముఖ్యత గురించి కవితరాణి వివరించారు. ఏఎన్ఎం మాదేశి శిరీషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చాన్నారు.

# బతుకమ్మ పండుగ కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** బతుకమ్మ విజయ దశమి పండుగల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం నగర పాలక సంస్థ అధికారులు సిబ్బందితో కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ ఆడే ప్రాంతాలను ముందుగా గుర్తించి పరిశుభ్రం చేయించాలని అన్నారు. బతుకమ్మ ఆడిన మరుసటి రోజు ఉదయమే ఆకులు, పూలను కంపోస్ట్ యార్డ్ కు తరలించాలని అన్నారు. వార్డు అధికారులు అందించిన వివరాల ఆధారంగా ఆయా ప్రాంతాల్లో రోడ్లపై గతుకులు గుంతలు పూడ్చడం తవ్వకాలు జరిగిన చోట పునరుద్దరణ చేపట్టడం. లైటింగ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. గోదావరి వంతెన వద్ద కూడా విగ్రహాల నిమజ్జనం సాఫీగా జరగడానికి తగిన లైటింగ్ ప్లాట్ ఫార్మ్ ల ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆయా విభాగాల అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ స్టేడియం లో దసరా ఉత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు, నగర పాలక సంస్థ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణం పై చైతన్యం కల్పించాలి




**అగ్నిధార న్యూస్,( రామగుండం):** వరల్డ్ క్లీన్ అప్ డే –2025 సంధర్భంగా పర్యావరణం పై చైతన్యం కలిగించడానికి పెద్దపల్లి జిల్లా నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆద్వర్యంలో రూపొందించిన పోస్టర్ ను అడిషనల్ కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె . అరుణ శ్రీ శనివారం తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రీన్ కార్ప్స్ బ్రాండ్ అంబాసిడర్ అంజన్ కుమార్ నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి** రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాల్లో క్యాటరింగ్, నాన్ వెజ్, కూరగాయలు సరఫరాదారులకు 5 నెలలుగా పెండింగ్ లో ఉన్న బకాయిలు తక్షణమే చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పెద్దపల్లి జిల్లా మాజీ కమిటీ సభ్యుడు, నాన్ వెజ్ సరఫరా దారుడు కొంకటి లింగ మూర్తి డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాల్లో సామాన్లు సరఫరా చేయడానికి కాంట్రాక్టర్లు అప్పులు తెచ్చి భార్యా పిల్లలపై ఉన్న బంగారాన్ని కుదువబెట్టి పిల్లల కడుపు నింపుతున్నారని వాపోయారు. సరుకులు సరఫరా చేయడానికి బిల్లులు రాక చేసిన అప్పులు తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని అనేక మంది మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని అన్నారు. దసరా పండుగ పూట సరఫరా చేసే కాంట్రాక్టర్ల కుటుంబాలు పస్తులుండే పరిస్థితి నుండి ప్రభుత్వం కాపాడాలని కోరారు. తక్షణమే పెండింగ్ బిల్లులు ఇవ్వకపోతే దసరా సెలవుల తరవాత సరుకుల సరఫరా నిలిపివేస్తామని అన్నారు.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది





**కన్విక్షన్ శాతం పెంచాలి :**

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా అన్నారు. శనివారం రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ..... నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలి, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందన్నారు. ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలన్నారు 26.04.2022 నాడు భీమారానికి చెందిన ఒక మూగ మరియు చెవిటి అయినటువంటి మైనర్ అమ్మాయిని మానభంగం చేసిన పోక్సో కేసు విషయం లో, శ్రీరాంపూర్ కి చెందిన, అనువాదకుడు . కే. యోసేపు కోర్ట్ లో సదరు బాధితురాలు తెలియపరచిన సైగలను అనువాదం చేసి కోర్ట్ లో సాక్ష్యం చెప్పినారు. ఇట్టి కేసులో గౌరవ న్యాయమూర్తి నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 12500 జరిమానా అలాగే బాధితురాలికి 7 లక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వవలసిందిగా తీర్పునిచ్చారు. ఈ సందర్భంగా కేసు లో నిందితునికి శిక్ష పడడంలో కీలకమైన బాధితురాలి సాక్ష్యాన్ని అనువదించిన కే. యోసేపు ని సీపీ సన్మానించినారు. ఈ సమీక్ష సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి ఆర్ బి ఎస్ఐ చంద్ర కుమార్, సిసి హరీష్ తో పాటు పెద్దపల్లి, మంచిర్యాలజోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ





**పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..**

**నియోజకవర్గ ప్రజల కోసం నిరంతం పని చేస్తున్నా...**

**ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీలో అగ్రస్థానం.**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో శనివారం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని 820 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిది) లబ్ధిదారులకు రూ.2,64,06,900/- (రెండు కోట్ల అరవై నాలుగు లక్షల ఆరు వేల తొమ్మిది వందలు) విలువ గల చెక్కులను పెద్దపల్లి మండల పట్టణానికి సంబంధించిన 133 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు రూ.1,33,15,428/- (ఒక కోటి ముప్పై మూడు వేల పదిహేను వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది) విలువ గల చెక్కులను స్థానిక తహసీల్దార్ రాజయ్య నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.....**

పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 820 మంది లబ్ధిదారులకు రూ.2.64 కోట్ల రూపాయల విలువ గల చెక్కులను పెద్దపల్లి మండలం, పట్టణానికి సంబంధించిన 133 మంది లబ్ధిదారులకు రూ.1.33 కోట్ల విలువ గల చెక్కులను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.పేద ప్రజల ఆనందమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గాన్ని అగ్రగామిగా నింపేందుకు అహర్నిశలు కష్టపడుతున్నామని తెలిపారు. ప్రవేటు ఆసుపత్రులకు ధీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యసేవలను అందిస్తుందని ప్రభుత్వ ఆసుపత్రి సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి పిలునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ హాస్పిటల్ సూపరింటెండ్ శ్రీధర్ తో కలిసి నిరంతరం పని చేస్తున్నామని గుర్తు చేశారు. కోట్ల రూపాయలను వెచ్చించి అధునాతన హంగులతో ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకలకు ఆధునీకరణ చేస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకునే వారికి అన్ని రకాల సౌకర్యాలను తమ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేశామని ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రులపై దృషి సారించి వాటిని అభివృద్ధి పరుస్తున్నారని ప్రజలందరూ ప్రభుత్వ ఆసుపత్రి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాకు ఇదే సాక్ష్యం

**ఇందిరమ్మ ఇళ్లకు పేరుమీద ఇసుకకు పర్మిషన్ ఒక చోట పర్మిషన్ ఉంటే మరొక చోట ఇసుక తోడుట**

**పోలీసులు టాక్టర్లను స్వాధీనం చేసుకుంటే అధికారులు ఫైన్ ల తో సర్దుబాటు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు,ఇసుక మాఫియా**



ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక చోట పర్మిషన్ లు తీస్కుంటూ అదే పర్మిషన్ లతో వేరే చోట ఇసుక ను తోడేస్తున్నారు. అధికారులు సైతం అక్రమార్కులకు (ఇసుక మాఫియా ) కు తోడుగా నిలుస్తున్నారు. ఇందుకు సాక్ష్యం వికారాబాద్ జిల్లా యాలాల మండలం గోవింద రావు పేట్ లో అక్రమార్కులు ఇసుకను తోడేస్తుంటే గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అట్టి ఇసుక ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ కు తరలించారు.అయితే అదే ఇసుక ట్రాక్టర్ లను విడిపించేందుకు తాండూరు మండల తహసీలదార్ ఇచ్చిన ఇసుక పర్మిషన్ లను చూపించడం తో ఇసుక మాఫియా వ్యవహారం బయట పడటం జరిగింది. వివరాల్లోకెళ్తే ఈ నెల 17 వ తేదీన తాండూరు మండాలానికి చెందిన లక్ష్మి బాయి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఆరు సీబీమ్ మీటర్ ల రెండు ట్రాక్టర్ ల ఇసుక తరలింపు కోసం పాత తాండూరు లోని కాగ్నా నది నుండి ఇసుకను తరలుంచుకునేందుకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అక్రమార్కులు పర్మిషన్ లెటర్ లను ఆసారాగా చేసుకొని వేరొక్క మండలం యాలాల మండల పరిధిలో ని గోవిందరావు పేట్ కాగ్నా నది నుండి ఇసుకను సుమారు 20 ట్రాక్టర్ ల మేర ఇసుకను తోడేశారు. గ్రామస్థులు ఇసుక తరలింపు ను అడ్డుకొని పోలీసుల కు అప్ప చెప్పారు. పోలీసులు తిరిగి దీనిపై సంబంధిత ఎమ్మార్వో సంజాయిషి పంపించారు. అధికారులు మాత్రం ఫైండ్లతో సరిపెట్టి ట్రాక్టర్లను వదిలేస్తున్నారు. ఇసుక మాఫియా తాండూర్ లో మితిమీరిపోతున్నాయి. అలాగే ఎర్రమట్టి,సుద్ధ,నాపరాతి, ఇసుక అక్రమలకు పండుగగా మారింది

## పాఠశాలలకు సెలవులు

**సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు దసరా సెలవులు.**

**జిల్లా విద్యాశాఖ అధికారి డీ.మాధవి.**



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, సెప్టెంబర్ -20** ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 3 వరకు ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని ఏదైనా పాఠశాలలు నడిపిస్తున్నట్లు దృష్టికి వచ్చినట్లయితే లేదా ఉపాధ్యాయులు పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసిన అట్టి పాఠశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సింగరేణి సమస్యల పై ముఖ్యమంత్రి ని కలిసిన గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు.



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి (గుర్తింపు సంఘం) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివ రావు తో కలిసి శనివారం హైదరాబాద్ లో తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి సింగరేణి లోని కార్మికుల సమస్యల పైన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్ లు పేర్కొన్నారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత వారం రోజులుగా సింగరేణి వ్యాప్తంగా ఏఐటియుసి నాయకత్వం గనుల మీద చేసిన విస్తృత ప్రచారం 19 వ తేదిన సంస్థ లోని అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద జరిగిన ఆందోళనలు ఇంటెలిజెన్స్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో, సంస్థ వ్యాప్తంగా కార్మికుల్లో నెలకొన్న అసంతృప్తి దావానలంలా బయటపడడం వల్ల సమ్మె జరిగే అవకాశం ఉందని దీనివల్ల సంస్థ కు నష్టం తో పాటు రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర మైన అప్రతిష్ట కలిగే అవకాశం ఉందని, ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వ పెద్దలకు సమాచారం ఇవ్వడం తో వెంటనే గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కి మీ యూనియన్ నాయకులతో కలిసి రండి, సింగరేణి పై చర్చిద్దామని చెప్పగానే గుర్తింపు సంఘం ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు శుక్రవారం రాత్రి హైదరాబాద్ కు వెళ్లి ముఖ్యమంత్రి ని కలవడం జరిగిందని వారు పేర్కొన్నారు. సింగరేణి లో 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించి వాస్తవ లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, అదేవిధంగా స్వంత ఇంటి పథకం అమలు చేయాలని,మెడికల్ బోర్డు ఏర్పాటుచేసి అనారోగ్యం తో బాధపడుతున్న అందరిని అన్ ఫిట్ చేసి వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, కార్మికుల మారుపేర్ల సమస్య విషయంలో అడ్వకేట్ జనరల్ తో న్యాయ సలహా త్వరగా వచ్చేట్లు ఆదేశాలివ్వాలని,ఇన్కమ్ టాక్స్ విషయంలో అలవెన్సుల పై రికవరీ చేసిన వాటిని కార్మికులకు రిఫండ్ చేయాలనీ, నూతన బొగ్గుగనులు వచ్చేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి,కోయగూడెం-3,సత్తు పల్లి -3,తాడిచర్ల -2 బ్లాకులను సింగరేణికే వచ్చేవిదంగా తగు నిర్ణయం తీసుకోవాలని తదితర సమస్యలను పరిష్కరించాలని మెమోరాండం ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇట్టి సమస్యలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ యాజమాన్యానికి మీ ఉత్తరాలను పంపించి దసరా తరువాత సంబంధిత మంత్రులు , యాజమాన్యం మరియు యూనియన్ నాయకులను కూర్చుండపెట్టి తగు నిర్ణయం తీసుకుంటాను అని చెప్పడం జరిగిందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా లాభాల్లో వాటా విషయంలో శనివారం సాయంత్రం యాజమాన్యం మీరు చర్చించుకొని సంబంధిత మంత్రి గారిని కలిసి తగు నిర్ణయం తీసుకోమని ఆదేశాలు ఇస్తానని ముఖ్యమంత్రి తెలియచేయడం జరిగిందని వారన్నారు. స్పందించిన ముఖ్యమంత్రి కి ఏఐటియుసి యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలుపుచున్నామని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాష్, జూపాక రాంచందర్,జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి, మాదన మహేష్, రంగు శ్రీను, గండి ప్రసాద్, సిర్ర మల్లికార్జున్, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, చెప్యాల భాస్కర్, నాయిని శంకర్, బలుసు రవి, దాసరి శ్రీనివాస్, గొడిశల నరేశ్, కే.శ్రీనివాస రావు,డి.టి.రావు, క్రాంతి, గంగాధర్, అజీం పాషా, పెద్దెల్లి శంకర్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**క్రీడలతోనే శరీరక దృఢత్వంజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియంలోజిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతిఒక్కరు క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు.క్రీడల ద్వారా పని ఒత్తిడిని తగ్గించుకుని మానసికంగా దృడంగా ఉండాలన్నారు.ఆటల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు అనుభవంగా మలుచుకొని విజయం సాధించే దిశగా పట్టుదలతో కృషిచేయాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొనాలని కోరారు.ఈరోజు క్రీడల పోటీలలో క్రికెట్ 8 జట్లు వాలీబాల్ బాలురు 9 జట్లు బాలికలు 3 జట్లు పాల్గొనగా బ్యాడ్మింటన్ లో 32 మంది పాల్గొన్నారు. దీంతోపాటు మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన, మరియు క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ , డిఆర్డిఓ రఘువరన్ , జిల్లా అధ్యక్షులు పడాల విశ్వాసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com